నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం 19, నవంబర్ 2023




# జిల్లాలో కెటిఆర్ రోడ్‌షో

**- కొత్తగూడెం, ఇల్లందు, భద్రాచలంలలో పర్యటన - ఎంపీ వద్దిరాజు**



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్‌న్యూస్) - ఈ నెల 30వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్, ఐటిశాఖ మంత్రి కెటిఆర్ ఈ నెల 19 న రోడ్ షో నిర్వహించనున్నారు. ప్రధానంగా జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తల్లో ఉత్సహాన్ని నింపేందుకు కెటిఆర్ రోడ్‌షోలు ఉపయోగకరంగా ఉంటాయని ఆ పార్టీ శ్రేణులు పేర్కొన్నారు.

2 లో..

# భద్రాచలం బిఆర్ఎస్ అభ్యర్థికి ఎదురుగాలి



- ప్రచారం లేదు... ప్రసాదము లేదు....
- నామమాత్రంగా ఉన్న నియోజకవర్గ ఇంచార్జీ
- ప్రచారానికి దూరంగా ఉన్న పార్టీ శ్రేణులు

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్‌న్యూస్) - ఈ నెల 30వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా భద్రాచలం నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ తెల్లం వెంకటరావుకు ఎదురు గాలి వీస్తుందని చెప్పడంలో సందేహం లేదు. ప్రతిపక్ష పార్టీల కంటే నెల రోజుల ముందు నుండే రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే.



2 లో..

# అభివృద్ధి ని ఆదరించండి

- కారుకు ఓటేసి అభివృద్ధికి సహకరించండి
- కపట నాటకాలు కల్లబొల్లి మాటలకు మోసపోకండి
- కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం
- కెసిఆర్ తోనే కొత్తగూడెం అభివృద్ధి
- నేను చేసిన అభివృద్ధే మళ్లీ గెలిపిస్తుంది ఎమ్మెల్యే వనమా భీమా
- గ్రామగ్రామాన బీఆర్ఎస్‌కు జై కొడుతున్న ప్రజలు



2 లో..

# గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా

- పూల వర్షం కురిపించిన గ్రామస్తులు
- మా ఓటు కారు గుర్తుకే అంటున్న పోడు రైతులు
- బిఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తూ ఓట్లు అభ్యర్థించిన మెచ్చా
- మహిళలతో కలిసి స్టెప్పులేసిన ఎమ్మెల్యే మెచ్చా
- ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి, జెడ్పిటిసి నాగమణి, పూజ, వీరభద్రం



2 లో..

# పనిచేసే వారికి పట్టం కట్టండి

- అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- బిఆర్ఎస్ కు అండగా నిలవండి...
- ప్రచారంలో దూసుకు వెళ్తున్న రేగా
- బిఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఇంటింటా ప్రచారం రోడ్ షో..
- విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రేగా కాంతారావు.



2 లో..

గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) - పనిచేసే వారికే పట్టం కట్టాలని అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని పినపాక మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. శనివారం గుండాల మండల కేంద్రంతో పాటు కాచనపల్లి, మామ కన్ను, ముత్తాపురం, లింగగూడెం, రోల్లగడ్డ, శంభుని గూడెం, శెట్టిపల్లి, గ్రామపంచాయతీలలో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

# పనిచేసే వారికి పట్టం కట్టండి...



ఈ నెల 30వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేసే వారికి పట్టం కట్టాలని పినపాక నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గం మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా నని అన్నారు. విద్యుత్, వ్యవసాయం, వైద్య, విద్య రంగాల్లో ఎంతో అభివృద్ధిని సాధించామని ప్రతి కుటుంబ ఏదో రూపంలో ప్రభుత్వ సహాయం పొందుతున్నాయని అందరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలంగాణ రాక ముందు మన బతుకులు ఏ విధంగా ఉన్నాయో అందరికీ తెలుసునని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలను తీసుకువచ్చి దేశంలోనే నంబర్ వన్ స్థానాన్ని చేశారని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో పాలన ఎట్లా ఉందో తెలంగాణ లో ఎట్లుందో ప్రజలు ఆలోచించాలన్నారు. రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రైతు బంధు ఎకరానికి మొదటి ఏడాది 12 వేల నుంచి ఐదు సంవత్సరాల కాలంలో 16 వేలకు పెంచి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు. రైతు బీమా పథకం ద్వారా లక్ష మందికి పైగా రైతులు లబ్ధి పొందాలని 73 వేల కోట్లు రైతు బంధు పథకం ద్వారా అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేందుకు పలు పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని ఆయన పేర్కొన్నారు, సౌభాగ్య లక్ష్మి పథకంతో పేద మహిళలకు 3000 గౌరవ భృతి ఇచ్చేందుకు మ్యానిఫెస్టో లో పేర్కొన్నారని దేశంలో ఎక్కడలేని విధంగా మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించారని, స్వయం శక్తి గ్రూపులకు సొంత భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రాష్ట్రవ్యాప్తంగా అత్యాధునిక వైద్యశాలలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించినందుకు బస్తీ దవాఖానాలు ఏర్పాటుచేసి సౌకర్యాలు కల్పించారని ఇప్పటివరకు పది లక్షల ఉన్న ఆరోగ్య బీమా గరిష్ట పరిమితిని కేసీఆర్ ఆరోగ్య రక్ష పథకంతో 15 లక్షలకు పెంచి మ్యానిఫెస్టోలో పెట్టారన్నారు. అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత బీమా కల్పించేందుకు సీఎం కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఆసరా పెన్షన్ తో అర్హులైన వారికి చేయూత అందించేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. 3000 ఉన్న పెన్షన్ ప్రతి సంవత్సరం పెంచుతూ 5000 ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారని దివ్యంగులకు పెన్షన్ ఇటీవల నాలుగు వేలకు పెంచారని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందించేందుకు అన్నపూర్ణ పథకం మ్యానిఫెస్టో తో సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని దీంతో 93 లక్షల పేద కుటుంబాలకు లబ్ధి చేకూరనున్నదన్నారు. అదేవిధంగా 400కే వంట గ్యాస్ అందించేందుకు సీఎం కేసీఆర్ చర్యలు తీసుకున్నారని తెలిపారు. అదే విధంగా అగ్రవర్ణ పేదలకు గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఏజెన్సీ మండలమైన గుండాల మండలాన్ని ప్రత్యేక దృష్టితో ఎక్కువ నిధులు తీసుకువచ్చి రహదారులు, అంతర్గత రహదారులు, వాగులపై వంతెనలు నిర్మించాలని భవిష్యత్తులో ప్రత్యేక కార్యాచరణతో మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని ఓటు వేసే ముందు ఒకటికి పది సార్లు ఆలోచించి ఈ ప్రాంత అభివృద్ధికి ఎవరు కారకులో గమనించి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పినపాక నియోజకవర్గ నాయకులు కోలేటి భవాని శంకర్, మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, సయ్యద్ అజ్జు, మోకాళ్ళ వీరస్వామి, వట్టం రవి, కొర్సా లాలయ్య, గొగ్గెల రామయ్య, తిరుకొల్లూరు రాము, అటికం నాగేశ్వరరావు, చాట్ల సూర్యనారాయణ, గడ్డం రమేష్, జనగం నరసింహారావు, నిట్టా రాములు, మొక్క సమ్మక్క, భూక్యా శ్రీను, గంగాధరి నాగన్న బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాచలం బిఆర్ఎస్ అభ్యర్థికి ఎదురుగాలి....!?

ఈ క్రమంలో భద్రాచలం నియోజకవర్గం నుండి తెల్లం వెంకటరావును ప్రకటించడం జరిగింది. ఆనాటి నుండి నేటి వరకు నియోజకవర్గంలో వెంకటరావు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికి అవి నామమాత్రంగానే ఉంటున్నాయని పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరావు తొలుత మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అనుచరుడిగా కొనసాగినప్పటికి పొంగులేటితో పాటు ఆయన కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ అధిష్టాన వర్గం ఒక్కసారిగా మేల్కొని ఎలాగైనా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నుండి వెంకటరావును వేరు చేయాలన్న ఆలోచనతో ఆయనకు భద్రాచలం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పి ఆగమేఘాల మీద ఆ పార్టీ నాయకత్వం వెంకటరావును పార్టీలో చేర్చుకుంది. పార్టీలో చేరిన కొద్ది రోజులకే వెంకటరావును బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన విషయం పాఠకులకు విధితమే. వెంకటరావు ఆర్థికంగా అంతంత మాత్రంగానే ఉన్నప్పటికి ఈ ఎన్నికల్లో ఆయనకు ఆర్థిక సపోర్ట్‌తో పాటు పార్టీ పూర్తిస్థాయిలో మద్దతుగా నిలిచేందుకు ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధును ఇంచార్జీగా నియమించింది. తాతా మధు ఇంచార్జిగా వచ్చారని ఆనందోత్సహాల్లో మునిగిపోయిన శ్రేణులు కాలక్రమేణా ఆ ఛాయాలు లేకుండా పోయాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే పొదెం వీరయ్య తిరిగి ఎన్నికల బరిలో ఆ పార్టీ దించడంతో ఆయనను ఢీ కొనేందుకు వెంకటరావును బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించారు. గత నెల రోజుల నుండి కాంగ్రెస్ అభ్యర్థి తన విజయం కోసం నియోజకవర్గ వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేస్తున్నప్పటికి బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరావు నియోజకవర్గ ఇంచార్జీగా వచ్చిన తాతా మధు ఆదేశాల మేరకు నడుచుకోవాల్సిన వెంకటరావు ఆయన నిర్ణయాలను పాటించకుండా సొంత నిర్ణయాలతో ముందుకు పోతున్నారని దీని వలన బిఆర్ఎస్ పార్టీకి ఎదురుగాలి వీస్తుందన్న అభిప్రాయాన్ని పార్టీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఈ ప్రచార కార్యక్రమాల సమయంలో ఎప్పటికప్పుడు పార్టీ ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులతో పాటు కార్యకర్తలతో సమావేశాలను కూడా నిర్వహించడం లేదన్న వ్యాఖ్యలు కూడా వినిపిస్తున్నాయి. కాగా ఎన్నికలు అనగానే ప్రతి కార్యకర్త తమ తమ ప్రాంతాల్లో ప్రచారం చేసేందుకు వీలుగా పార్టీ నుండి ఎంతో కొంత ఆర్థిక సాయం అందుతుందని తద్వారా బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో నిర్ణయాలను ప్రజల ముందుకు తీసుకెళ్ళాలని యోచిస్తున్నప్పటికి ముందుకు కొనసాగలేకపోతున్నామని పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి గిరిజన గ్రామాలతో ఉన్న భద్రాచలం నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థి ప్రచారాలకు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొందని కొంతమంది కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీకి భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని గిరిజన గ్రామాల్లో ఎంతోకొంత పట్టు ఉన్నప్పటికి ఆ క్యాడర్‌ను సమీకరించడంతో పాటు ప్రచారాన్ని కూడా వినియోగించుకోలేని పరిస్థితి నెలకొన్నట్లు పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో భద్రాచలం బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరావు విజయాన్ని కాంక్షిస్తూ ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ఎస్ రోడ్‌షోను కూడా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ రోడ్ షో భద్రాచలంలో జరుగుతుందా.... పరిసరా ప్రాంతాల్లో జరుగుతుందా... లేదో.. వేచి చూడాల్సిందే.... వెంకటరావు గెలుపొటములపై నీలి నీడలు కమ్మే... ప్రమాదముంది.

## గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా



ములకలపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. శనివారం మండలంలోని సాయిరాంపురం, గుట్టగూడెం, మూకమామిడి, మొగరాలగుప్ప, ఏర్రప్పగుంపు, గడ్డంవారీగుంపు, రంగాపురం, మొండివర్రే, కంపగూడెం, వెలకంవారిగుంపు, వేపులగడ్డ, దారావారీగుంపు, చౌటిగూడెం 1, చౌటిగూడెం 2, కొబ్బరిపాడు, ఒడ్డుగూడెం, పోగల్లపల్లి, రాజుపేటకాలని, తుమ్మలకుంట, ఆనందపురం, తిమ్మంపేట, పుట్టతోగు, రాజీవ్‌నగర్ కాలనీ, సుందర్‌నగర్, మంగలిగుట్ట, తల్లపాయి, రింగిరెడ్డిపల్లి, ములకలపల్లిలో పర్యటిస్తూ కారు గుర్తుకు ఓటు తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట జెడ్పీటీసీ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, మండల నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి ని ఆదరించండి





చుంచుపల్లిసూర్య (మేజర్‌న్యూస్) – కేసీఆర్ చల్లని పాలనలోనే ప్రజలతో పాటు రాష్ట్రం నేడు సుభిక్షంగా ఉందని పని చేసిన వారిని ఆదరించాలని కారుకు ఓటేసి అభివృద్ధికి సహకరించాలని కపట నాటకాలు కల్లబొల్లి మాటలతో ఓట్ల కోసం వచ్చేవారి వలలోపడి మోసపోవద్దని కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు సూచించారు. శనివారం చుంచుపల్లి మండలంలోని విద్యానగర్, రాంనగర్, బాబుక్యాంప్, ఎన్‌కెనగర్, రామాంజనేయ కాలనీలలో వనమా పార్టీశ్రేణులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత వనమా వెంకటేశ్వరరావు విద్యానగర్‌లోని శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం రోడ్డు షో నిర్వహించగా భారీ ఎత్తున ప్రజల హాజరై ఆయనకు బ్రహ్మరథం పట్టారు. మేలతాళాలు, డప్పు వాయిద్యాలతో కార్యకర్తలు, నాయకులు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల నుంచి వనమాకు పెద్దఎత్తున మద్దతు లభించింది. ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. దళితబంధు పథకం ద్వారా దళితుల జీవితాల్లో వెలుగులో నింపుతున్నారని స్పష్టం చేశారు. బీసీలతో పాటు కుల వృత్తుల వారికి ప్రత్యేక పథకాలను రూపొందించిన కేసీఆర్ వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని చెప్పారు. ప్రతి పేదవాడికీ ఆర్థికంగా భరోసా కల్పిస్తూ కుటుంబాలకు అండగా నిలుస్తున్న కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు తపిస్తున్నారని అన్నారు. రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం 10 వేలు అందిస్తూ రైతులకు వెన్నుదన్నుగా నిలిచిన నాయకుడు కేసీఆర్ మాత్రమేనన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లుగా భావిస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రతి కార్యకర్త తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ప్రతి ఎన్నికల సమయంలో మేమున్నామంటూ ప్రజలు అండగా నిలుస్తూ అసెంబ్లీకి పంపిస్తున్నారని, మరొకసారి తన గెలుపుకు భరోసా ఇస్తూ ప్రోత్సహించాలని కోరారు. కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి కోసం తాను శక్తి వంచన లేకుండా పనిచేశానని ఇకపై కూడా చేస్తానని హామీ ఇచ్చారు. అందరూ సమిష్టిగా కృషి చేసి తన గెలుపును స్వాగతించాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో జిల్లా నాయకులు మానవతారాయ్, ఎడవల్లి కృష్ణ, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, పార్టీ అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి, ఎంపీపీ బాదావత్ శాంతి, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడే జిల్లాలో కెటిఆర్ రోడ్‌షో

కెటిఆర్ రోడ్‌షోలను నిర్వహిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జిల్లాలోని భద్రాచలం, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట కేటీఆర్ జరిపే రోడ్డుషోలకు పెద్దసంఖ్యలో హాజరై బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలో మంత్రి కే.టీ.రామారావు పాత్ర ప్రశంసనీయమని ఎంపి వద్దిరాజు కొనియాడారు. ఆయన ప్రతిభాపాటవాల వల్ల 4లక్షల కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తెలంగాణకు తరలివచ్చాయని, కొత్తగా 25,000 పరిశ్రమల స్థాపన జరిగిందని వివరించారు. మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 19వ తేదీన ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం పర్యటన నేపథ్యంలో ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటన విడుదల చేశారు. భద్రాచలం, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట రోడ్డుషోలలో కేటీఆర్ ప్రసంగిస్తారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ .1,24,000 నుంచి 3,17,000 పెరగడంలో కేటీఆర్ కృషి ఎంతగానో ఉందని ఆయన పేర్కొన్నారు. ఐటీ ఉత్పత్తుల ఎగుమతులు రూ.57 వేల కోట్ల నుంచి రూ 1,83,000 కోట్లకు చేరుకున్నాయని ఎంపీ వద్దిరాజు తెలిపారు. ఐటీ రంగంలో 2014లో 3,24,000 ఉద్యోగులు ఉండగా, ఇప్పుడు 9,10,000 ఉద్యోగులు పనిచేస్తున్నారని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఇల్లందు, కొత్తగూడెం నియోజకవర్గాల ఎన్నికల ఇంఛార్జిగా ఉన్న ఎంపీ రవిచంద్ర తన ప్రకటనలో కేటీఆర్ పర్యటనను స్వాగతించారు. ఈ నెల 19వ తేదీన ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3:30వరకు సాగే ఈ రోడ్డుషోలకు గులాబీశ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అన్ని వర్గాల ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రంలో గెలిచే మొట్టమొదటి సీటు జారే.. దే కావాలి





**– మాజీ మంత్రి తుమ్మల, పొంగులేటి..**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 60 సీట్లు వస్తాయని ఈ 60 సీట్లలో మొట్టమొదటి గెలిచే సీటు అశ్వారావుపేట కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణది కావాలని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల సభ్యులు , పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారె ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. జారె ఆదినారాయణ గెలిస్తే గిరిజనుల గిరిజనేతర్ల మధ్య బూ వివాదాలు సృష్టిస్తాడని గిరిజనుల పక్షాన నిలబడతాడని కొందరు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఓడిపోతామని భయంతోనే ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితులలో జారే పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఇటువంటి ఆరోపణలు నమ్మొద్దు అని అన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గం లో ఉన్న పల్లె గ్రామాలకు మండల కేంద్రాలకు ఎటువంటి అభివృద్ధి కావాలో తుమ్మలకి, తనకు తెలుసునని అభ్యర్థి జారే ఆదినారాయణ పై తమకు పూర్తి విశ్వాసం ఉందని జారే ఆదినారాయణను గెలిపించాక మీకే అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు ఎవరికీ తలంచనవసరం లేదని మీ వెంట తుమ్మల నాగేశ్వరరావు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి అనే రెండు బలమైన శక్తులు ఉన్నాయని ఎవరికి ఎటువంటి ఆపద వాటిల్లిన మేమున్నామని గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గాలివీస్తుందని రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలకు రానున్న పది రోజులు చాలా కీలకమని ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి జారే ఆదినారాయణ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలను కోరారు. అనంతరం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ మహానేత నందమూరి తారక రామారావు రాజకీయ బిక్ష పెడితే ఈ ప్రాంత ప్రజలు నన్ను గెలిపించి ఎమ్మెల్యేని చేశారన్నారు. తన సొంత మండలం దమ్మపేట అయినా సత్తుపల్లి అయిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు తనను సొంత కొడుకులా చూసుకొని రాజకీయాలలో ఎన్నో మెట్లు ఎక్కించారని జిల్లా ప్రజల రుణం అభివృద్ధి చేసే తీర్చుకున్నానన్నారు. తన సొంత గ్రామమైన గండుగులపల్లి వాసి జారి ఆదినారాయణ అశ్వరావుపేట కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న నేపథ్యంలో ఆనాడు తుమ్మల నాగేశ్వరావు గెలిపించినట్లే జారే ఆదినారాయణ కూడా అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు పార్టీ శ్రేణులు అందరూ



కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. జారే ఆదినారాయణ తోనే ఎటువంటి అభివృద్ధి అయినా సాధ్యపడుతుందని అన్నారు. కుల మతాలకతీతంగా పనిచేసే అభ్యర్థి ని ఎంచుకోవడంలోనే విజయ వరిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అత్తులూరి వెంకట రామారావు, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు, చిన్న శెట్టి యుగంధర్, చామర్తి గోపి శాస్త్రి, సీనియర్ నాయకుడు పానుగంటి సత్యం, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె వి సత్యనారాయణ, అశ్వరావుపేట సిపిఐ నాయకులు సయ్యద్ సలీం, శ్రీరాములు ప్రసాద్, మహిళా మండల అధ్యక్షురాలు ఏసుమణి, మైనారిటీ నాయకులు షేక్ అబ్బాస్ అలీ, పట్టణ అధ్యక్షుడు చెన్నం శెట్టి చిట్టిబాబు, తదితర నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావటం అభినందనీయం

**– జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి**



బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్) – మ్యూజికల్ క్లాస్ విభాగంలో జాతీయస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని డీఈవో ఎం వెంకటేశ్వర చారి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో అభినందన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రాజధాని హైదరాబాదు నగంలోని హైటెక్ సిటీ సిసిఆర్టీ ప్రాంగణంలో ఈ నెల 15,16 తేదీల్లో నిర్వహించిన కళా ఉత్సవ్ 2023–24 పోటీలలో జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఎంతో గర్వించదగ్గ విశేషం అన్నారు. విద్యాశాఖాధికారి ఎం వెంకటేశ్వరా చారి అన్నారు. ఈ పోటీల్లో మ్యూజిక్ క్లాసెస్, ట్రెండింగ్ ఫ్లోక్38, త్రీడీ మేకింగ్ విభాగాల్లో ప్రతిభ కనబరిచి బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించిన సారపాక భద్రాచలం పబ్లిక్ స్కూల్ కు చెందిన తోకల చరణ్ తేజ్, వి. ఐశ్వర్య, జె. శశాంక్ మరియు రోషిణి కుమారి లను డీఈవో అభినందించారు. ఆయన మాట్లాడుతూ మ్యూజికల్ క్లాస్ విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికైన చరణ్ తేజ్ ను ప్రత్యేకంగా అభినందిస్తూ జాతీయస్థాయిలో కూడా పతకం సాధించి జిల్లాకు మరింత ఖ్యాతిని తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పతకాలు సాధించడంలో ప్రత్యేక చొరవ చూపిన పాఠశాల సంగీత ఉపాధ్యాయురాలు శ్యామల ఆర్ట్ మాస్టారు ఎన్ రాజు సేవలను కొనియాడారు. ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండి విద్యారంగము తో పాటు ఉన్నతమైన రంగాలలో విజయం సాధించడానికి పిల్లలకు తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పబ్లిక్ స్కూల్ తరుపున వైస్ ప్రిన్సిపల్ రాజేష్ శ్రీవాత్సవ పాల్గొన్నారు.

## ఘనంగా నేస్తం వెల్ఫేర్ వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పన్నెండు వసంతాలు పూర్తి చేసుకొని పదమూడు వసంతంలోకి అడుగు పెడుతున్నా శుభ సందర్భంగా నేస్తం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి మాట్లాడుతూ ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా ట్రస్ట్ అభివృద్ధికి సహకరించిన సభ్యులు అందరికీ కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. అలాగే భవిష్యత్ లో ప్రతి పేద వారికి విద్య,వైద్యం కొరకు సహాయం చేయడానికి ఎల్లవేళలా ముందుంటామని చెప్పడం జరిగింది.చేయి చేయి కలుపుదాం చేయూత నిద్దాం అనే నినాదంతో 2011న ప్రారంభమై 13 మంది సభ్యులు తో ఏర్పాటు చేసిన నేస్తం ట్రస్ట్ ఈ 12 సంవత్సరాలలో ఎంతో మంది పేదవారికి విద్య, వైద్య కొరకు సహాయం చేయడం,అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించడానికి మండల స్థాయిలో కాంపిటీషన్ నిర్వహించి బహుమతులు అందించడం ,రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం,రక్త దానం చేయడం, ప్లాస్టిక్ నిర్మూలన వంటి ఎన్నోసేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని అలాగే భవిష్యత్ లో ఇంకా ఎంతోమంది పేదవారికి సహాయం చేసే దిశగా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి,సెక్రటరీ ఇండ్ల వెంకట రాజేష్ ,సభ్యులు సంక సురేష్ ,బత్తుల రామ కొండారెడ్డి(సొసైటీ డైరెక్టర్ ),పేరం రామిరెడ్డి,ఆవుల నాగార్జున , దుగ్గిరెడ్డి బాల నారాయణరెడ్డి,బత్తుల కోటీశ్వరి,బత్తుల మల్లీశ్వరి, పేరం అరుణ,సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.



## నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలోని పోలింగ్ స్టేషన్స్‌ని సందర్శించిన డి.ఎస్.పి రాఘవేంద్రరావు

అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – మండలంలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లోని మారుమూల ఏజెన్సీ గ్రామాలైన తుమ్మలచెరువు, గొందిగూడెం, వెంకటాపురం గ్రామాల్లో గల పోలింగ్‌స్టేషన్లను మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా డిఎస్పి రాఘవేంద్రరావు మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంత్రం నివాసం ఉంటున్న ఆయా గ్రామాల ప్రజలు రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని, ఎటువంటి అపోహలకు గురి కావొద్దని, ఏ రాజకీయ పార్టీలైన ప్రలోభ పెట్టిన ప్రలోభాలకు గురికావద్దని శాంతియుతమైన, స్వేచ్ఛ వాతావరణంలో మీ ఓటుహక్కు వినియోగించుకోవచ్చని మీకు ఎల్లప్పుడూ పోలీస్ శాఖ మీకు అండగా ఉంటుందని ఎవరు కూడా ఎటువంటి భయభ్రాంతులకు గురి కావద్దని అత్యవసర పరిస్థితిలో 100 నెంబర్ కు డయల్ చేసి పది నిమిషాల్లో మా పోలీస్ సిబ్బంది మీ వద్ద ఉంటుందని ఆయన వారికి సూచించారు ఈ కార్యక్రమంలో అశ్వాపురం సిఐ రవీందర్, అశ్వాపురం ఎస్సైలు సురేష్ , తిరుపతిరావు, సిబ్బంది పాల్గొన్నారు.



## కారు జోరు-ప్రచార హొరు

**– గడపగడపకు బిఆర్ఎస్ కార్యక్రమంలో వెన్న అశోక్‌కుమార్**



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – పినపాక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపే లక్ష్యంగా మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్ పంచాయతీలో పినపాక నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్ ఆధ్వర్యంలో గడప గడపకు బిఆర్ఎస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ మేరకు అశోక్‌కుమార్ మనిఫాస్టోను వివరిస్తూ డోర్ టూ డోర్ స్టికర్స్ అంటిస్తూ.. కారు గుర్తుపై ఓటు వేసి రేగా కాంతారావుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంపీపీ కారం విజయకుమారి, మండలం కో–ఆప్షన్ జవెద్ పాషా, సర్పంచ్ జాంపేశ్వరి, మాజీ ఎంపీటీసీ మేకల రవి, గుంటక ప్రవీణ్, చెలికాని రామకృష్ణ, వార్డు సభ్యులు, ప్రదీప్, సామంత్, శశి, సోషల్ మీడియా వారియర్స్, స్థానిక నాయకులు, మహిళలు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోదెం గెలుపుకై జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచారం





**- తెలంగాణ సాధనలో ఆత్మ బలిదానాలు...**
**- నేడు బిఆర్ఎస్ హయాంలో ఉద్యోగలు రాక యువత ఆత్మహత్యలు**
**- పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఒరిగిందేంటి.....**
**- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు....**
**- పోటీ పరీక్షలు నిర్వహించలేని బిఆర్ఎస్ ప్రభుత్వం అవసరమా..?**
**- మిత్రపక్ష కూటమి కాంగ్రెస్, టీడీపీ, సిపిఐ నాయకులు**

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి పోదెం గెలుపు కై కాంగ్రెస్, టీడీపీ, సిపిఐ ఎన్నికల ప్రచార జోర్ గాసాగుతుంది. శనివారం కొత్తపేట, జగదీష్‌కాలనీ ఏరియాలలో మిత్రపక్ష కూటమి కాంగ్రెస్, టీడీపీ, సిపిఐ నాయకులు విస్తృతంగా భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి వీరయ్య గెలుపు ఆకాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను గురించి, ఆరు గ్యారెంటీల వల్ల పేద మధ్యతరగతి కుటుంబాలకు కలిగే ఉపయోగాలు వివరించారు. ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమ సమయంలో ఉద్యమాన్ని బుధస్కందాలపై మోసిన నిరుద్యోగ యువతకు, బిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల జరిగిందని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్రం వస్తే ఇంటికో ఉద్యోగం వస్తుందంటూ, నిరుద్యోగ యువతను మాయమాటలతో ఉద్యమంలో వాడుకొని, నాటికి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోగా, కనీసం పోటీ పరీక్షలను కూడ సక్రమంగా నిర్వహించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే చదువుకున్న నిరుద్యోగులు ఉద్యోగాలు వస్తాయని ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ తమ ప్రాణాలను 12 మంది విద్యార్థులు బలిదానా లా తో తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆత్మ బలిదానాలు వారి తల్లిదండ్రులకు కడుపుకోత తప్ప ఏమి మిగిలిందన్నారు. పోటీ పరీక్షలు 10 ఏండ్లలో సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారి వయోపరిమితి కూడ దాటిపోయింది. గడిచిన పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో చదువుకున్న చదువుకు సరైన ఉద్యోగం రాక, కోచింగ్ సెంటర్లను వదిలి ఇళ్లకు చేరుకున్నరు, పెళ్లి చేసుకుని తమ కుటుంబాలను పోషించుకోవడానికి కూలీలుగా మారిన వైనం కనబడుతుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించని బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే సగం ,సగం పథకాలు కూడ పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండ ప్రభుత్వం నిర్లక్ష్యం దారిలో కెసిఆర్ ప్రభుత్వం ఉందని వాపోయారు. తల్లిదండ్రుల పిల్లల భవిష్యత్తును, అగాధంలోకి నెట్టింది చాలు. ఉద్యోగాలు చేసుకోవాలా! ఉద్యోగాలు రాక ఉరివేసుకొని ఆత్మహత్యలు చేసుకోవాలా తేల్చుకోండి ప్రజలరా. కనీసం రూ"30 వేల జీతం వచ్చే ఉద్యోగం నీ కొడుకు,కూతురికి ఇవ్వకుండ ఇంటిలో ఉన్న ముసలమ్మకో,ముసలయ్యకో, 2000/-రు,, పింఛన్ ఇచ్చి మిమ్మల్ని మోసం చేసి,ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నా బిఆర్ఎస్ పార్టీని చిత్తశుత్తుగా ఓడించాలని కోరారు. ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి చదువుకున్న మీ బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయండి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్,భోగాల శ్రీనివాసరెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బలుసు నాగ సతీష్, పొదెం మధు చంద్ర,టిడిపి నాయకులు ఎస్కె అజీమ్, కొడాలి శ్రీనివాస్, కొడాలి చంటి, అభినేని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ భూక్యా శ్వేత, ఎన్ ఎస్ యు ఐ, నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, రాస మల్ల రాము, దారా తరుణ్ మిత్ర, లాయర్ సాల్మన్ రాజ్, కిరణ్,శీలం రామ్మోహన్ రెడ్డి, మాగాపు రాజు, బొంత రమణ, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.



## అనుబోన్ ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్ రూముల పరిశీలన

**- ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల**

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్ రూములు, ఓట్లు లెక్కింపు ప్రక్రియ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశీలకులు స్ట్రాంగ్ రూములను పరిశీలించి ఏర్పాట్లపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం, ఇల్లందు, పినపాక నియోజకవర్గాల సాధారణ ఎన్నికల పరిశీలకులు కమల్‌కిషోర్, హరికిషోర్, ఎస్పీ డాక్టర్ వినీత్.జి, రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, రాంబాబు, శిరీష, మంగీలాల్, కార్తిక్, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా, సర్వే ల్యాండ్ ఏడి కుసుమకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - మండలకేంద్రంలో ఎంపీటీసీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచార కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ మేనిఫెస్టో వివరిస్తూ కారుగుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న సంక్షేమ పథకాలు చేస్తున్న అభివృద్ధి పనులు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని, సంక్షేమ పథకాల కొనసాగింపు కోసం కెసిఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి దాత, మచ్చలేని మెచ్చా నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగాల ఉమామహేశ్వరరావు, దోసపాటి రాంబాబు, పెద్ద గౌండ్ల పుల్లారావు, పానుగంటి రాఘవులు, చల్లా రమేష్, జవాజి భద్రం, ఇనపనూరి రాంబాబు తిరునహరి రంగారావు, యసారపు వెంకటేశ్వర్లు, కొండేటి నరసింహారావు, వడ్డేపల్లి వెంకటేశ్వరావు, మధు, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం అధ్వర్యంలో ధాన్యం కొనుగొలు కేంద్రాల ప్రారంభం



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) కొత్తగూడెం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగొలు కేంద్రాలు ప్రారంభించారు. శనివారం చుంచుపల్లి మండలంలోని పెనగడప, చుంచుపల్లి, రాంపురం గ్రామంలో, సుజాతనగర్ మండలంలోని సుజాతనగర్, సింగభూపాలెం, వేపలగడ్డ, గరీభ్ పేట, లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండ, హేమచంద్రాపురం, అనిశెట్టిపల్లి, రేగళ్ల మొదలగు మొత్తం 11 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సొసైటి సెక్రటరి రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయుటకు కొత్తగూడెం సహకార సంఘం సిద్దంగా ఉందన్నారు. రైతులు పండించిని ధాన్యం ఎఫ్ఎక్యూ ప్రకారం ఉంటే ప్రభుత్వ మద్దతు ధర “ఎ” రకమునకు 2203, “సి” రకం ధాన్యంనకు 2183 గా ఉంటుందని, రైతులందరు వారి ధాన్యంను ముందుగా ఆరబెట్టు కోని తేమ శాతం 17 వచ్చిన తర్వాత ఏఈఓ దగ్గర టోకెన్ తీసుకొని ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యంను తీసుకోని రావలని తెలియజేసారు. రైతు తప్పని సరిగా ఆధార్‌కార్డు, బ్యాంకు పాసు పుస్తకము జిరాక్స్, పట్టాదారు పాసు పుస్తకము జిరాక్స్‌లు, చరవాణి వెంట తీసుకోని రావాలని, రైతుకు దగ్గరలోగల ధాన్యం కొనుగోలు కేంద్రంనకు ధాన్యం ఆరిన తర్వాత తోసుకొని రావాలని తెలిపారు.

## ప్రజల ఆత్మగౌరవంపై దెబ్బకొట్టిన బిఆర్ఎస్‌కి ఓటుతోనే బుద్ధి చెప్పాలి



**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు...**

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) - భద్రాచలం నియోజకవర్గం ప్రజల ఆత్మ గౌరవంపై దెబ్బ కొట్టిన టిఆర్ఎస్ పార్టీని ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడబాల కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరాల రవికుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జగదీష్ కాలనీ వంటి పలు కాలనీలలో ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి పొదెంను మీ ఓటు ద్వారా గెలిపించాలని అడిగారు. శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి పొదేం వీరయ్య తనయుడు పోదెం మధుచంద్రతో కలిసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. అడబాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, భద్రాచల ప్రజల సమస్యలపై ఏనాడూ స్పందించిని పార్టీ ఏదైనా ఉంది అంటే బిఆర్ఎస్ పార్టీ అని భద్రాచల ప్రజలకు మాయమాటలు చెప్పడం బూటకపు హామీలు ఇవ్వడం తప్ప చేసిందేమీ లేదన్నారు. కనీసం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణానికి పట్టువస్త్రాలు తలంబ్రాలు తేకుండ భద్రాచల నియోజకవర్గ ప్రజల ఆత్మ అభిమానంపై దెబ్బ కొట్టిందని కనుక టిఆర్ఎస్ చెప్పే మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని గుర్తు చేశారు. పొదెం,వీరయ్య , ప్రజల కష్టాల్లో తోడుగా ఉండే నాయకుడు పోదెం వీరయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, టిడిపి నాయకులు, భద్రాచలం పట్టణ అధ్యక్షులు సరేల్ల నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరియాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్‌రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు బలుసు నాగసతీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తరుణ్‌మిత్ర, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుధీర్‌కుమార్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేష్, యేసురెడ్డి, శ్యాము, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాసమల్ల రాము, మహిళ నాయకులు జయ, జానకి, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో ప్రజలకు భరోసా

**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణకు మేలు.**
**ఐక్య పోరాటంతోనే బిఆర్ఎస్ ఇంటికి.**
**ఎన్నికల ప్రచారంలో కూనంనేని.**

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో ప్రజలకు భరోసా ఏర్పడుతుందని సిపిఐ కొత్తగూడెం అభ్యర్థి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకు రాగలిగిన ఆ పథకాలు అమలు జరగాలంటే సిపిఐ, కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కొత్తగూడెం నియోజక వర్గంలో కాంగ్రెస్, సిపిఎం, టిజెఎస్, టిడిపి బలపర్చిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు కంకి కొడవలి గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం నియోజక వర్గ పరిధిలోని పాల్వంచ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ప్రతి బస్తీలోనూ కూనంనేనికి ఎదురెగి స్వాగతం పలికారు. ప్రతి బస్తి నుంచి కదిలి ప్రచార కార్యక్రమంలో పాలుగునారు. ఈ సందర్భంగా పలు బస్తిలలో జరిగిన రోడ్ షో లో కూనంనేని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి మహిళ ఖాతాలో నెలకు రూ.2,600 జమ చేయనున్నారని కూనంనేని తెలిపారు. మహిళలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ పథకం ఎంతో దోహదం చేస్తుందని కూనంనేని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రూ.500 ఉన్న గ్యాస్ ధర ఇప్పుడు రూ. 1150కు చేరిందని కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యాస్ బంద రూ. 600 లకే అందించనుందని ఆయన తెలిపారు. 2018 నుంచి లక్ష రూపాయల లోపు వ్యవసాయ రుణాలను రద్దు చేస్తామని కేసిఆర్ చెప్పి ఇప్పటికీ రద్దు చేయకుండా రైతులను మోసం చేశారని కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లో రెండు లక్షల రూపాయల రైతు రుణాన్ని రద్దు చేస్తారని అలాగే రైతుబంధు రూ. 16వేలకు పెంచడంతో పాటు కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు కూడా బీమా కల్పించడం జరుగుతుందని కూనంనేని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమల నీళ్లు, నిధులు, నియామకాల కోసమే జరిగిందని కానీ తొమ్మిదిన్నర ఏళ్లలో యువత నిర్వీర్యమైందని ఉపాధి, ఉద్యోగ అవకాశాలు స్వరాష్ట్రంలో వట్టిపోయాయని సాంబశివరావు తెలిపారు. యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు కాంగ్రెస్ ఒక పథకాన్ని రూపొందించిందని ఆ పథకం అమలు కావాలంటే కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థిని గెలిపించాలన్నారు. సింఛన్ సైతం పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా పింఛన్లు సైతం నాలుగు వేల రూపాయలకు పెంచనున్నట్లు సాంబశివరావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు తూచ తప్పకుండా అమలు చేసేందుకు మిత్రపక్షంగా ఉన్న సిపిఐ కృషి చేస్తుందని కూనంనేని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ, కాంగ్రెస్, టిజెఎస్, సిపిఎం, టిడిపి నాయకులు పాల్గొన్నారు..







# బిఆర్ఎస్ అభ్యర్థి వనమాని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**–టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ రజాక్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 30వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వర రావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిబిజికెఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ.రజాక్ పిలుపునిచ్చారు. శనివారం సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో ఎస్ అండ్ పీసీ, ఆర్ సిహెచ్ పిలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా కార్మికులతో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా రజాక్ మాట్లాడుతూ వనమా వెంకటేశ్వరరావు కొత్తగూడెం ఏరియా కార్మికులకోసం అనేక మంచి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అదేవిదంగా నియోజక వర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ సమస్యలను పరిష్కరిస్తున్న వనమా కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరారు. సీఎం కెసిఆర్ సింగరేణి కార్మికులకు అనేక వరాలు ప్రకటించాని, వాటిని సింగరేణి కార్మికులు అనుభవించడం జరుగుతుందన్నారు. అట్టడుగు పేదప్రజానీకం కొరకు అనేక సంక్షేమ పథకాలను అమలుచేయడం జరుగుతుందని, అమలుకాని హామీలిస్తున్న ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని కార్మికులకు, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుండే వనమా వెంకటేశ్వర్‌రావుని కారు కుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో 11మెన్ కమిటీ మెంబెర్ కావు కృష్ణ, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, ట్రెజరర్ గోపు కుమార్, అనుక్ రాజ్, జనార్దన్, మైస రాజేష్, త్రిపాఠి, శంకరబాబు, ఉమేష్, రాదా కృష్ణ, పిట్ సెక్రటరీలు చిలక రాజయ్య, ఎస్ కె.గౌస్, నటరాజ్, సిహెచ్.కుమార్, మోహనరెడ్డి, జల్లి కిరణ్, పోశం శ్రీను, భరత్, సంజయ్, హరీష్, శివ, తదితరులు పాల్గొన్నారు.



# తనయుడి గెలుపు కోసం తండ్రి ప్రచారం

ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లందు నియోజకవర్గము నుండి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న చీమల వెంకటేశ్వర్లు విజయాన్ని కాంక్షిస్తూ ఆయన తండ్రి చీమల పొట్టెయ్య గ్రామగ్రామాలు తిరుగుతూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. పలువురి ప్రముఖులను వద్దకు వెళ్లి ఓటు వేయవల్సిందిగా అభ్యర్థిస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రజల మనోభావాలకు తగ్గట్టుగా చీమల వెంకటేశ్వర్లు అభివృద్ధి కార్యక్రమాలను చేస్తారంటున్నారు. కాబట్టి ఈ ఒకసారి తన కుమారుని ఒకసారి గెలిపించాలని కోరుతున్నారు. గత 25 సంవత్సరాలుగా మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి కుటుంబ విధేయులుగా కాంగ్రెస్ పార్టీలో కోనసాగుతున్నామని, సింహం గుర్తుపై ఓటు వేసి గెలుపించండి అని, ప్రాణం ఉన్నంత వరకు నా బిడ్డ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతాడని, రోజుకో పార్టీ, పూటకో జెండా మర్చే వారికి ఇల్లందు నియోజకవర్గంలో కాలం చెల్లెలా ప్రజలు తీర్పును ఇవ్వాలంటున్నారు. టేకులపల్లి మండలం గంగారం, సిద్ధారం, సంపత్‌నగర్ గ్రామాలలో ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి చీమల వెంకటేశ్వర్లు విజయాన్ని కాంక్షిస్తూ గడప గడపకు తిరుగుతూ పలువురి ప్రముఖులను కలుస్తూ ఈ నెల 30న జరిగే ఏన్నికలలో సింహం గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.



# మడత ఆధ్వర్యంలో హోరెత్తిన ఇంటింటి ప్రచారం

**– పార్టీ మేనిఫెస్టో కరపత్రాలు పంచిన దిండిగల రాజేందర్**




ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లెందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్‌ల ఆధ్వర్యంలో రెండో వార్డ్‌లో టిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ఫోరెత్తిపోయింది. కౌన్సిలర్ కటకం పద్మ వార్డులోని గడపగడపకు వారిని తీసుకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేయాలని కోరుతూ, ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత హరిప్రియ హరిసింగ్ నాయక్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నాలుగున్నర సంవత్సరాలలో ఇల్లందు ప్రాంతాన్ని కి చేసిన అభివృద్ధి మరువలేనిదనీ, ఇల్లందు చరిత్రలో ఏ పార్టీ ఏ ఎమ్మెల్యే చేయని విధంగా తనదైన శైలిలో ఇల్లందు ప్రాంతానికి మిషన్ భగీరథ, మిషన్‌కాకతీయ, సిసి రోడ్లు, డాంబర్ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్, చరిత్రలో మరిచిపోని విధంగా ఐదున్నర కోట్ల రూపాయలతో ఆర్టీసీ డిపో, వైద్య విధాన పరిషత్ ను వంద పడకల ఆసుపత్రిగా మార్చటంలో సఫలీకృతులయ్యారనీ అన్నారు .ఇల్లందు నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను దరిదాపుగా 80% ప్రజలకు అందించడంలో విజయం సాధించారనీ అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్‌ఎఫ్, వికలాంగ పెన్షన్స్, వితంతు పింఛన్, ఆసరా పింఛన్, కెసిఆర్ కిట్టు,లిరైతన్నలకు అవసరమైన 24 గంటల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రైతు బీమా, రైతుబంధులి ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాల పథకాలను ప్రజలకు అందించిన ఘనత హరిప్రియకి దక్కిందనీ, ఈనెల30వ తారీకు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో హరిప్రియమ్మ కారు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి కేసీఆర్‌కి కానుకగా ఇవ్వాలని కోరారు. మీ ఓటుతో రెండవసారి హరిప్రియమ్మ ను ఎమ్మెల్యేగా గెలిచి, మూడవసారి కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చేసే విధంగా మీ ఓటు ఉపయోగపడుతుందన్నారు. కావున ఇల్లందు ప్రాంత ప్రజలు ఆలోచించి అభివృద్ధికి ఓటు వేసి ఇల్లందు నియోజకవర్గాన్ని రానున్న కాలంలో మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా చేసి రాష్ట్రస్థాయిలోనే ప్రథమ స్థానంలో ఉండే విధంగా చేయాలని కోరుతున్నాం. ఈ ప్రచార కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ యార్డ్ చైర్మన్, పార్టీ రాష్ట్ర నాయకులు హరిసింగ్ నాయక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ జాన, పార్టీపట్టణ ఉపాధ్యక్షులు పి.వీ.కృష్ణారావు, పార్టీ పట్టణ కమిటీ అధికార ప్రతినిధి కుంటా నవాబు, పార్టీ ఆటో వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు సైదులు, చాంద్‌పాషా, సర్దార్, కోడి రాజేంద్ర, కోటగిరి రాజేందర్, శివ కుమార్, రేఖ రవికుమార్, మాజీ కౌన్సిలర్ కమల్ కోరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార సమన్వయకర్త ధారా ఆధ్వర్యంలో బీఆర్‌యస్ ప్రచారం..

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – బీఆర్‌యస్ అశ్వరావుపేట నియోజకవర్గ కమిటీ సమన్వయకర్త ధారా యుగంధర్ ఆధ్వర్యంలో పట్టణంలోని 11వ లో బిఆర్‌యస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ శనివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటువేసి అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావును గెలిపించాలని గడప పడప కు తిరుగుతూ ఓట్లను అభ్యర్ధించారు. ఓట్లను అడుగుతున్నా ప్రతి ఇంటిలో అడుగడుగునా మహిళలు బ్రహ్మ రధం పడుతూ కారు గుర్తుకు ఓటు వేస్తామని తెలిపారు. ఈ క్రమంలోనే మళ్ళీ బీ ఆర్ యస్ ప్రభుత్వం వస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలుపుతూ ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావును గెలుపుంచి అభివృద్ధికి తోడ్పాడాలని వార్డు సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో వగ్గెల పూజ, పట్టణ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, యార్లగడ్డ శ్రీనివాసరరావు, పందూరి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 3 జరిగే ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పకడ్బంది ఏర్పాట్లు



**– సమీక్షా సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల**

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్‌న్యూస్) – వచ్చే నెల 3వ తేదీన పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగనున్న శాసనసభ ఎన్నికలు లెక్కింపుకు పకడ్బంది ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు, శనివారం అనుబోస్ కళాశాలలో ఓట్లు లెక్కింపు ప్రక్రియకు చేయాల్సిన ఏర్పాట్లుపై పోలీస్, రిటర్నింగ్ అధికారులు, ఆర్ అండ్ బి సర్వే అండ్ లాండ్స్ రికార్డ్సు తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30వ తేదీన పోలింగ్ ప్రక్రియ ముగిసిన తదుపరి ఎన్నికల సంఘ నియమావళి మేరకు అత్యంత బద్రత మద్య ఈవియంలు బద్రపరచాలని చెప్పారు. ఈవియంలు బద్రపరచిన స్ట్రాంగు రూములో విద్యుత్ నిలిపి వేయాలని చెప్పారు. పటిష్ట రక్షణ చర్యల్లో భాగంగా స్ట్రాంగురూము వద్ద సిసి కెమేరాలు ఏర్పాటుతో పాటు రికార్డు చేయు విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలో రక్షణ ఏర్పాట్లు పనులు ప్రారంభించాలని చెప్పారు. రెండంచల మెష్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్ట్రాంగురూములో విద్యుత్ సరఫరా నిలిపివేయాలని చెప్పారు. ఎలాంటి విద్యుత్ ప్రమాదాలకు తావు లేకుండా విద్యుత్



ఏర్పాట్లు పర్యవేక్షణకు విద్యుత్ శాఖ ఎస్ఈ నోడల్ అధికారిగా నియమించినట్లు చెప్పారు. లెకింపు విధులు నిర్వహించు సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, గుర్తింపు కార్డులు లేని వ్యక్తులను కేంద్రంలోనికి అనుమతించరని చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, సురక్షిత మంచినీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పారిశుధ్య విధులు నిర్వహించు సిబ్బంది జాబితా పోలీసులకు అందచేయాలని మున్సిపల్ కమిషనర్కు సూచించారు. కళాశాలలో విధులు నిర్వహించు సిబ్బంది అనుమతి కొరకు జాబితా అందచేయాలని చెప్పారు. రిటర్నింగ్ అధికారులు ఓట్లు లెక్కింపు విధులు కేటాయించిన సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించి సన్నద్ధం చేయాలని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియలో ఫ్లోర్ మార్కింగ్ చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. అగ్నిమాపక నియంత్రణ చర్యలు చేపట్టాలని చెప్పారు. లెక్కింపు ప్రక్రియ ముగిసే వరకు విధులు నిర్వహించు సిబ్బంది ఆవరణ విడిచి వెళ్లడానికి అనుమతి లేదని చెప్పారు. లెక్కింపులో ఈవియంలు తీసుకొచ్చే సిబ్బందికి ఆయా నియోజకవర్గాల వారిగా డ్రెస్‌కోడ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. అనంతరం ఎస్పీ డాక్టర్ వినీత్.జి మాట్లాడుతూ మన పోలీస్‌తో పాటు కేంద్రబలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కేంద్రంలో 80 సిసి కెమేరాలు ఏర్పాటు ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ చేయనున్నట్లు చెప్పారు. రద్దీ నియంత్రణకు బారికేడ్లు ఏర్పాటు చేయుటకు కార్యాచరణ తయారు చేయాలని చెప్పారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలో ఐరన్ మెష్ ఏర్పాటు చేయాలని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియ ఆసాంతం వీడియో గ్రఫీ చేసేందుకు సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. కేంద్రాలను సులువుగా తెలసుకునేందుకు వీలుగా సైనో బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, రాంబాబు, శిరీష, మంగీలాల్, కార్తీక్, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా, సర్వే లాండ్ రికార్డ్సు ఏడి కుసుమకుమారి, నియోజకవర్గ కేంద్ర తహసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన సిపిఐ నేత గుత్తుల సత్యనారాయణ



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – 40 సంవత్సరాలు సిపిఐ పార్టీలో, కార్మిక రంగంలో ప్రావీన్యుడు రాష్ట్ర సిపిఐ కమిటీ సభ్యులు, ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ తన అనుచరులతో బిఆర్ఎస్ పార్టీలో వనమా సమక్షంలో శనివారం చేరారు. ఈ మేరకు బిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు పార్టీ ఆహ్వానించి కండువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గుత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ ఉభయ ఖమ్మం జిల్లాలో ఒకే ఒక్క బీసీ కాండిడేట్ వనమాఅని, వనమా అందరివాడని, బీసీని ఓడించాలని కుట్రలను తాను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.

## బిజెపికి రాజీనామా చేసిన లక్ష్మణ్ అగ్రవాల్



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజరన్యూస్) – భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం నియోజకవర్గంలో భారీ షాక్ తగిలింది. బిజెపి కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అగ్రవాల్ ఆ పార్టీకి శనివారం రాజీనామా చేశారు. ఈ మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు కె.వి.రంగాకిరణ్ లక్ష్మణ్ అగ్రవాల్ తన రాజీనామా పత్రాన్ని పంపారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిని కాకుండా బిజెపి జనసేన పొత్తులో జనసేన అభ్యర్థిని బరిలో దించడాన్ని వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీకి రాజీనామా చేస్తునట్లు ప్రకటించారు.

## హెలిపాడ్ ను పరిశీలించిన వద్దిరాజు రవిచంద్ర

ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భానోత్ హరి ప్రియ



హరి సింగ్ నాయక్ గెలుపును కాంక్షిస్తూ ఆదివారం ఇల్లందుకు వస్తున్న కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకై ఏర్పాటుచేసిన హెలిపాడ్ ప్రదేశాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శనివారం పరిశీలించారు. హైదరాబాదు నుండి హెలికాప్టర్లో నేరుగా కేటీఆర్ ఇల్లందు వస్తారని, ఈ సందర్భంగా హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం ఏర్పాటుచేసిన హెలిపాడ్ ను ఏర్పాటు చేశారు. అక్కడ దిగిన వెంటనే రోడ్ షో నిర్వహిస్తారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. హెలిప్యాడ్ వద్ద జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఏఎంసీ మాజీ చైర్మన్ హరి సింగ్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథం, పార్టీ నాయకులు బబ్లు, శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## కెటిఆర్ రోడ్‌షోను జయప్రదం చేయండి

అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) – నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో నేడు జరుగు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రోడ్‌షోను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం సమావేశమైన బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం 3గంటలకు కల్వకుంట్ల తారక రామారావు రోడ్ షో జరుగుతుందని తెలిపారు. కావున అశ్వారావుపేట నియోజక వర్గ మరియు మండల ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ వెంకట రమణ, రావు జోగేశ్వరరావు, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సీతారామస్వామి, యుఎస్ ప్రకాషరావు, జూపల్లి రమణారావు, సత్యవరపు సంపూర్ణ, చంద్రమోహన్, శీమకుర్తి వెంకటేశ్వరావు, సంకా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తా

**– జనసేన అభ్యర్థిని ఉమాదేవి**



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) – అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానని భారతీయ జనతాపార్టీ బలపర్చిన జనసేన అభ్యర్థిని ముయ్యబోయిన ఉమాదేవి పేర్కొన్నారు. శనివారం ఆమె పట్టణంలోని దండాబత్తుల వీధి, దుకాణ సముదాయాల వద్ద ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. తనను గెలిపిస్తే నియోజకవర్గంలో మెరుగైన విద్య, వైద్యం అందేలా కృషి చేస్తానని, అన్నిరంగాల్లో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళ్తానని అన్నారు. నాకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈనెల 30న జరుగు ఎన్నికల్లో గాజుగ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## బిజెపి అభ్యర్థి రవీందర్ నాయక్ గెలుపు కోసం విస్తృత ప్రచారం



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లందు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి రవీందర్‌నాయక్ గెలుపును కాంక్షిస్తూ నాయకులు మావునూరి మాధవ్ ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలోని వార్డుల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ ప్రధాని మోడీ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన ప్రజలకు వినిపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మిరియాల వెంకటేశ్వర్లు, శాసనాల రామయ్య, రామచంద్రనాయక్‌లు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షులు రంగాకిరణ్‌ను సన్మానించిన విజయలక్ష్మి దంపతులు



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ఇటీవల భారతీయ జనతాపార్టీలో చేరిన విజయలక్ష్మి దంపతులు బీజేపీ జిల్లా అధ్యక్షులు కెవి.రంగాకిరణ్‌ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా రంగాకిరణ్ దంపతులతో మాట్లాడుతూ ఇల్లందు అసెంబ్లీ నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి రవీందర్ నాయక్ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, ఎస్సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెర్వు శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా కోశాధికారి జల్లారపు శ్రీనివాసరావు, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కటికల రంజిత్ కుమార్, హాథిరామ్ నాయక్, బిజెవైఎం పాల్వంచ టౌన్ ప్రెసిడెంట్ వంశీప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీలో యువకులు చేరిక



కల్లూరు సూర్య న్యూస్ నవంబర్ (18) : మండల పరిధిలోని పట్టణానికి చెందిన కొంత మంది యువకులు కల్లూరు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో , బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం బొమ్మరిల్లు లో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ, కే సీ ఆర్ చేసిన సంక్షేమ పథకాలు వల్లే ఈ పార్టీ తీర్థం పుచ్చుకున్నామని ,వారు వారి వారి సంతోషాలను వ్యక్తం చేస్తున్నారు. మేమంత సంద్ర వెంట ఉండుకుంటు వారి విజయం కోసం ప్రతీ క్షణం శ్రమిస్తామని ,ఆ యువకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామా రావు, జెడ్పీటీసీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, ఏ యం సీ వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరావు ,రైతు సమన్వయ సమితి కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, కల్లూరు సొసైటీ అధ్యక్షులు డిసిసిబి సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, జడ్పీ కో అప్టేట్ సభ్యులు ఎండి ఇస్మాయిల్, వార్డు సభ్యులు దార్ల నరసింహారావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి,వార్డు సభ్యులు ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, మండల సోషల్ మీడియా అధ్యక్షులు శీలంశెట్టి కిరణ్ కుమార్, సోషల్ మీడియా సహాయ కార్యదర్శి ఏనుగులు అంజి, బి ఆర్ ఎస్ నాయకులు ,మంచాల కృష్ణ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బంగారు భవిష్యత్తు కోసం బీఎస్పీని గెలిపించండి

**- బహుజన్ సమాజ్ పార్టీ ద్వారానే సామాజిక న్యాయం**

**- బీఎస్పీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి అయితగాని శ్రీనివాస్ గౌడ్ ముమ్మర ప్రచారం**



ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్) బంగారు భవిష్యత్తు కు బాటలు వేయడానికి బహుజన్ సమాజ్ పార్టీని గెలిపించాలని ఖమ్మం నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి అయిత గాని శ్రీనివాస్ గౌడ్ కోరారు శనివారం పార్టీ శ్రేణులతో ప్రచారాన్ని ప్రారంభించారు. సందర్భంగా వి వెంకటాయపాలెం వేపకుంట్ల చిమ్మపూడి గ్రామాల్లో బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు ఈ ఒక్కసారి బహుజనులకు అవకాశం కల్పించాలని కోరారు. ఇంతకాలం అగ్రకుల పార్టీలకే అధికారం ఇచ్చారని ఈసారి మాత్రం బహుజనులకు అవకాశం ఇవ్వాలని ఏనుగు గుర్తుపైనా ఓటేసి తనను గెలిపించాలని కోరారు సమన్యాయ పాలన సామాజిక న్యాయం ఆర్థిక అసమానతలు బహుజన సమాజ్ పార్టీకే సాధ్యమని పేర్కొన్నారు గ్రామాల్లో బహుజన్ సమాజ్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని పేర్కొన్నారు.

## యువత కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ కామేపల్లి మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్నికైన బానోత్ దేవ్ సింగ్ మర్యాదపూర్వకంగా మల్లి బాబు యాదవ్ ని కలిశారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనాలని అప్పుడే ప్రజాస్వామ్యం విలువ పెరుగుతుందని అన్నారు. విద్యాధికుడైన దేవి సింగకు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పదవి రావడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా దేవి సింగ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనని పదవికి ఎందుకు చేసినందుకు జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ బాబుకు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారికి. టీపీసీసీ రాష్ట్ర నాయకులు శ్రీ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారికి. టీపీసీసీ ప్రచార కో కన్వీనర్ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి. జిల్లా యువజన నాయకులు శ్రీ రామ్ రెడ్డి రెడ్డి గారికి. మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గింజల నరసింహ రెడ్డి గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బడా బాబులకు, బలహీనులకు జరుగుతున్న యుద్ధం

**- మీ వెంట నాయకులుంటే ..మా వెంట ప్రజలున్నారు.**

**-సత్తుపల్లి ప్రజలు డబ్బులకు లొంగరు**

**- నియోజకవర్గ చరిత్రను మంట కలుపుతున్నారు.**

**- తుమ్మల సమయం లేదు మిత్రమా**

**-పది రోజులే యుద్ధం మిగిలి ఉంది**

**- సఖ్యతగా ఉండి సద్వినియోగం చేసుకుందాం.**

**- పొంగులేటి మీ ఆశీర్వాదంతోనే బరిలో ఉన్న డా. మట్టా రాఘమయి**







సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

సత్తుపల్లిలో జరుగుతున్నది బడా బాబులకు, బలహీన వర్గాలకు మధ్య యుద్ధమని, మీ వద్ద ధన బలముంటే, మాకు ప్రజాబలం ఉందని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు హాజరయ్యారు. అనంతరం జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దయానంద్ రాగమయి మాట్లాడుతూ మీ ఆశీర్వాదంతోనే నేను సత్తుపల్లి బరిలో ఉన్నానని, మట్టిలో కలిసే వరకు మెట్టినిలే మహిళకు కేరాఫ్ అడ్రస్ అని, తనను ఆంధ్ర అంటున్నారని, ఆడపిల్లకు మెట్టినిల్లే పక్కా లోకల్ అని తెలుసుకోలేని వారు ఏం నాయకులని ఎద్దేవ చేశారు. రానున్న ఎన్నికలలో బి.ఆర్.ఎస్ కు ప్రజలు బై,బై చెప్పటం ఖాయమన్నారు. తుమ్మల మాట్లాడుతూ ఎందరో రాజకీయ దిగ్గజాలను అందించిన ఓటర్లు ఈ నియోజకవర్గంలో ఇంకా ఉన్నారన్నారు.దివంగత జలగం వెంగళరావు తర్వాత అంతటి అభివృద్ధి చేసింది తానేనని తుమ్మల పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తి చేసి జిల్లాకు గోదారి జలాలు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. సీఎం నియోజకవర్గం కంటే ఎక్కువ అభివృద్ధి జరిగిన చరిత్ర ఈ నియోజకవర్గానికి ఉందన్నారు. అంతటి చరిత్రను ఇప్పటి నాయకులు మంట కలుపుతున్నారని ఆరోపించారు. మంచి సంప్రదాయం కలిగిన ఈ నియోజకవర్గ ప్రజలు మంచిని ప్రేమించాలని , చెడును దూరంగా పెట్టాలని కోరారు.. ఎన్నికల్లో కాంగ్రెస్ ను మంచి మెజార్టీతో గెలిపించి నియోజవర్గ సంస్కృతి, సాంప్రదాయం కాపాడాలని కోరారు. ఎన్నికల్లో కారు గుర్తును ఘోరంగా ఓడించి బిఆర్ఎస్ కు రిటన్ గిఫ్ట్ ఇస్తామని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్ చేశారు. బడా బాబులు డబ్బు సంచులతో వస్తే సత్తుపల్లి ప్రజలు ఓట్లు వేస్తారనుకోవటం అవివేకమవుతుందని ఎద్దేవా చేశారు. గొర్రెల మంద మీదకు తోడేళ్లను పంపినట్లుగా సంస్థ ఉద్యోగులను తీసుకువచ్చి నియోజకవర్గంలో తిప్పితే ప్రజలు ఓట్లు వేస్తారా అని ప్రశ్నించారు., అవమానాలు మర్చిపోలేదని పొంగులేటి అన్నారు. కార్యకర్తలు ఈగోలకు పోకుండా సమన్వయంతో పనిచేసి సత్తుపల్లి కి పట్టిన దరిద్రాన్ని వదిలించాలని సూచించారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రలోభాలకు చిక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మంచి మెజార్టీతో విజయం సాధించబోతుందన్నారు. సత్తుపల్లిలో హుజూరాబాద్ ఫలితం రాబోతుందని జోష్యం చెప్పారు. ఎన్నికల్లో డబ్బు ఆవగింజలో అరగింజ కూడా పనిచేయదన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల కంటే సత్తుపల్లి నియోజకవర్గంలో ఎక్కువ మెజార్టీ రావాలని కోరారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మువ్వా విజయబాబు,, అభ్యర్థి మట్టా రాఘమై,నున్నా రామకృష్ణ,డాక్టర్ మట్ట దయానంద్, చల్లగుళ్ళ నరసింహారావు, సీతారామారావు, నారాయణవరపు శ్రీనివాస్, కొత్తూరు ప్రభాకర్ రావు, వంకలపాటి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ అమర జవాన్ల త్యాగం అజరామం

**-వారి త్యాగాల స్ఫూర్తితో యువత ముందుకుపోవాలి, -రేజింగ్లా డే ని ఘనంగా జరపాలి**

**-యాదవ్ అమర జవాన్ల స్మృతియార్థం మ్యూజియం ఏర్పాటు చేయాలి**

**-యాదవ్ అమర జవాన్ల పేరుతో అహీర్ రెజిమెంట్ ఏర్పాటు చేయాలి**

**- యాదవ్ అమర జవాన్ల రేజింగ్లా డే కార్యక్రమంలో చిత్తారు సింహాద్రి యాదవ్**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) యాదవ అమర జవాన్ల త్యాగాల స్ఫూర్తితో యువత ముందుకు పోవాలని అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్, అఖిల భారత యాదవ్ మహాసభ యువత ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పేర్కొన్నారు.1962 నవంబర్ 18న చైనీయులు భారత్ లోకి చేసిన అక్రమ చొరబాటును సాహసోపేతంగా తిప్పి కొట్టి అమరులైన 114 మంది యాదవ్ అమర జవాన్లకు నివాలర్పించి, వారి త్యాగాలను స్మరించుకుంటూ శనివారం రే జంగ్లా డే ను ఖమ్మంలోని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ( చిత్తారు శ్రీహరి యాదవ్ ) కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకల వెంకట నర్సయ్య యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్ మాట్లాడుతూ చైనీయులు చొరబాటు సమయంలో యాదవ్ అమర జవాన్లు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, త్యాగం అజరామం అన్నారు. వారి సేవలు, దేశ భక్తిని గుర్తించి, అప్పటి కేంద్ర ప్రభుత్వం ఒక పరం వీర్ చక్ర, ఒక మహావీర్ చక్ర, 8 సేవా పతకాలను అందించి, సత్కరించిందన్నారు. అయితే అంతటి త్యాగాల గురించి, రేజింగ్లా యుద్ధం గురించి చరిత్రలో కనీసం ఒక్క పుట కూడా లేకపోవడం బాధ కలిగిస్తుందని అన్నారు. ఎంతో ధైర్య సాహసాలు ప్రదర్శించి, దేశ ప్రజలను కాపాడిన 114 మంది యాదవ్ అమర జవాన్ల చరిత్ర ఇప్పటికీ చాలా మందికి తెలియదని చెప్పారు. యాదవ్ అమర వీరుల చరిత్రని ఏ పాఠ్య పుస్తకంలోనూ చేర్చక పోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, తగు చర్యలు తీసుకొని, యువతలో దేశ భక్తిని మరింతగా పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని చిత్తారు సింహాద్రి యాదవ్ కేంద్రాన్నికోరారు. జవాన్ల స్మృతియార్థం ప్రత్యేక మ్యూజియాన్ని ఏర్పాటు చేసి, రేజింగ్లా డే ను అధికారికంగా ఘనంగా నిర్వహించాలని, అహీర్ రెజిమెంట్ ను ఏర్పాటు చేయాలని యాదవ్ మహాసభ తరపున కోరారు .యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వపిాంచిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంఘం నాయకులు మేకల మల్లి బాబు యాదవ్ , దుబాకుల వెంకటేశ్వర్లు యాదవ్ , చేతుల నాగే శ్వరరావు యాదవ్, వాకధాని కోటేశ్వరరావు యాదవ్ , పొదిల సతీష్ యాదవ్, బండారు ప్రభాకర్ యాదవ్ , పొదిల భూపతి యాదవ్, కనక బండి విజయలక్ష్మి యాదవ్ , రేఖా మురళి యాదవ్ , ఇమ్మడి రామా రావు, రాగం బాబు యాదవ్, పంపు మురళి యాదవ్ అమర జవాన్లకు ఘనంగా నివాళులర్పించారు.

# పాలేరులో గులాబీ జెండా ఎగురవేస్తాం

**-బిఆర్ఎస్ తోనే తండాల అభివృద్ధి .... ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి..**



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :-

దశాబ్దాల తరబడి ఎదురుచూపిన మా తండాలో మా రాజ్యం తెలంగాణ సీఎం కేసీఆర్ తోనే సాధ్యపడిందని ఎమ్మెల్యే కందాల అన్నారు. శనివారం పూర్యా తాండ, బోడియా తాండ, తురుకగూడెం, కిష్టాపురం, జీళ్లచెరువు, ధర్మాతండా, లోక్యతండ గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీకి ఆపూర్వ స్పందన వస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో ఉందన్నారు. అన్నదాతలు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించే స్థాయి నుంచి మూడు కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించే స్థాయికి ఎదిగిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి వ్యవసాయంపై అవగాహన లేదని విమర్శించారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఇచ్చే ఉచిత విద్యుత్తు విషయంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. 24 గంటలు కరెంటు ఇచ్చే కేసీఆర్ కావాలా! మూడు గంటలు కరెంటు కాంగ్రెస్ కావాలా! ప్రజలే తేల్చాలని సూచించారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కేసీఆర్ వస్తే నిరంతరంగా విద్యుత్ సరఫరా ఉంటుందని పేర్కొన్నారు. వైరా మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కో ఆర్డినేటర్ బానోతు చంద్రావతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే క్రాఫ్ హాలిడే రోజులు మళ్ళీ వస్తాయన్నారు పాలేరు నియోజకవర్గ ప్రజలు కందాల గెలుపు కాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బేబీ శేఖర్, జడ్పిటిసి ఇంటూరి బేబీ, మండల ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, మండల రైతుబంధు సమితి కన్వీనర్ రామ్ కుమార్ , సర్పంచులు కొండ సత్యం, కౌసల్య లింగయ్య , వెంకటేశ్వర్లు, తదితులున్నారు.

# ఇల్లందు నియోజకవర్గం జనసేన బలపరిచిన బీజేపీ అభ్యర్థి

**-దరావర్ రవీందర్ నాయక్ ఇంటింటి ప్రచారం**



కామేపల్లిసూర్యమేజర్ న్యూస్.

మండలవ్యాప్తంగా లో 20 బుత్ లల్లో పింజర మడుగు సూర్య తండా గ్రామపంచాయతీ లో బూత్ అధ్యక్షులు అజ్మీరా అశోక్ అధ్యక్షతన నిర్వ హించడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు ఝూర్పల రామారావు గిరిజన మోర్చా రాష్ట్ర కన్వినర్ భూక్యా శ్రీను రాష్ట్ర కమిటీ సభ్యులు భాగం రంగారవు జిల్లా నాయకులు పోలూరి రామచంద్రయ్య ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకట్ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను బీజేవైఎం మండలం అధ్యక్షులు ఝూర్ప ల కృష్ణ నాయక్ రాయల్ రమణ గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో పేదల ప్రాతినిధ్యం ఉండాలి

**- సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**-సింగరేణిలో భూక్యా వీరభద్రంకు ఘన స్వాగతం...**

**-సిపిఎంను ప్రజా గొంతుకలు గెలిపిస్తాయి..**





సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి నవంబర్ 18) తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో పేదల ప్రాతినిధ్యం ఉండాలని, పేదల పక్షాన నిలిచే సీపీఎం అసెంబ్లీలో అడుగుపెట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. వైరా నియోజవర్గ సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రం గెలుపు కోసం శనివారం కారేపల్లి మండలంలో ఎన్నికల విస్తృత ప్రచారం నిర్వహించారు. వీరభద్రం కు గ్రామాల్లో ఘన స్వాగతం లభించింది. భూక్యా వీరభద్రంకు అడుగడుగున ప్రజల నీరాజనాలతో మద్దతు తెలిపారు. మోటర్ సైకిల్ ర్యాలీతో పర్యటన సాగింది. ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజలు ప్రచారానికి తరలి వచ్చారు. భూక్యా వీరభద్రం ప్రజలకు అభివాదం చేస్తు ప్రచారాన్ని సాగించారు. కార్యకర్తలు అట పాటలతో సందడిగా ప్రచారం సాగింది. ఈసందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సీపీఎం ప్రజాపోరాటాలు ప్రజల గుండెలలో చిరస్థాయిగా ఉన్నాయని ప్రజాపోరాటాలే సీపీఎంను గెలిపిస్తాయన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు, ప్రలోభాలకు గురి చేసే నాయకులతో ఒరిగేది ఏమిలేదన్నారు. ఎన్నికల అనంతరం ప్రజలతో మమేకం అయ్యేది సీపీఎం మాత్రమేనన్నారు. అసెంబ్లీలో పేదల వాణి వినిపించేది సీపీఎం మాత్రమేనని సీపీఎంను గెలిపించి పేదల ప్రాతినిధ్యంను చట్టసభలలో నిలుపుదామన్నారు. అభ్యర్థి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పోడు పై ప్రభుత్వ నిర్భంధాలు ఎదుర్కొని పేదల పక్షాన నిలిచిన చరిత్ర సీపీఎందన్నారు. స్థానిక సమస్యదగ్గర నుంచి సంక్షేమ పథకాలు అందేవరకు సీపీఎం పేదలకు అండగా ఉందన్నారు. నీతి, నిజాయితీగా ప్రభుత్వ పథకాలుఅందాలంటే సుత్తికొడవలినక్షత్రంకు ఓటు వేసిన తనను గెలిపించాలని కోరారు. సీపీఎం ఎన్నికల ప్రచారం ఆల్యాతండా, పోలంపల్లి, భాగ్యనగర్తండా, గుట్టకిందిగుంపు, అప్పాయిగూడెం, సూర్యతండా, కారేపల్లి, కారేపల్లి క్రాస్ రోడ్ వరకు సాగింది. ఈకార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్ జిల్లాకమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వర రావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు మెరుగు రమణ, దాసరి మల్లయ్య, కే.ఉమావతి, తేజావత్ చందర్, శంకర్, రేగళ్ల మంగయ్య, వల్లభినేని మురళి, ముండ్ల ఏకాంబరం, అన్నారపు కృష్ణ, ఇల్లంగి పిచ్చయ్య, బందేలి తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే సంస్థ అభివృద్ధి సాధ్యం

**-ఆర్టీసీ ఎదుగుదలకు డ్రైవర్ కండక్టర్ లే కీలకం**

**-ఖమ్మం రీజినల్ మేనేజర్ సిహెచ్ వెంకన్న**



సత్తుపల్లి టౌన్ సూర్య న్యూస్.

ఉద్యోగులు సమిష్టి కృషితోనే సమస్త అభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్ టి సి అభివృద్ధికి డ్రైవర్లు కండక్టర్ల కీలకమని ఖమ్మం రీజినల్ మేనేజర్ సిహెచ్ వెంకన్న తెలిపారు. శనివారం సత్తుపల్లి డిపోలో ఏర్పాటుచేసిన రీజినల్ స్థాయి ప్రగతి చక్ర అవార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగులు బాధ్యతతో వ్యవహరించడం వల్ల అధిక ఆదాయం పొందటం సాధ్యమవుతుందని అన్నారు. ఖమ్మం రీజన్ పరిధిలోని ఏడు డిపోలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 10 మంది డ్రైవర్లు, 7 కండక్టర్లు, ముగ్గురు టిమ్ము లో డ్రైవర్లు 5 ప్రైవేటు బస్సు డ్రైవర్లు లను, ముగ్గురు మెకానిక్కులను శాలువాలు, నగదు పురస్కారాలతో సన్మానించారు. అదేవిధంగా ఉత్తమ బస్ స్టేషన్ గా ఎంపికైన ఖమ్మం పాత బస్టాండ్ డిపో మేనేజర్ ఈ సందర్భంగా సన్మానించారు. ఉద్యోగులు ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ ఎక్కువ ఆదాయం తేవడానికి నిరంతరం కృషి చేయాలని అన్నారు. ప్రగతి చక్ర అవార్డులు పొందిన ఉద్యోగులను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజులలో ఇతర ఉద్యోగులు కూడా అవార్డులు పొందే విధంగా కృషి చేయాలని ఆయన ఉద్యోగులను కోరారు. అతి తొందరలోనే కొత్తగూడెం బస్ స్టేషన్ నందు ఆర్టిసి డిస్పెన్సరీని ఏర్పాటు చేయడం జరుగుతుందని దీంతో మణుగూరు, భద్రాచలం డిపోల పరిధిలోని ఉద్యోగులు ఉపశమనం కలిగే అవకాశం ఉందన్నారు. ప్రగతి చక్ర అవార్డులకు ఖమ్మం రీజన్ పరిధిలో మొత్తం 25 మంది ఎంపిక కావడం సంతోషంగా ఉందని ముమ్మందు ఎక్కువమంది అవార్డులు పొందేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి, ఖమ్మం డిపో మేనేజర్ శ్రీనివాసరావు, భద్రాచలం డిపో మేనేజర్ రామారావు, మణుగూరు డిపో మేనేజర్ స్వామి, అసిస్టెంట్ మేనేజర్లు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ క్రాస్ రోడ్, శ్రీరామ్ నగర్ లో మహా సేన పార్టీ కార్యాలయం ప్రారంభం

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్

నవంబర్ 18 ఖమ్మం రూరల్ ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ మహాసేన పార్టీ కార్యాలయం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని పాలేరు నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి మందా సంజీవరావు మాట్లాడుతూ అగ్రకులాలకు అణగారిన కులాలకు మధ్య జరుగుతున్న ఎలక్షన్లో నవంబర్ 30 వ తారీఖున జరుగుచున్న ఎన్నికలలో అగ్రకులాల వారికి బుద్ధి చెప్పాలని 10% కూడా లేనటువంటి అగ్రవర్ణాలు ఉన్నటువంటి 90% ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీలను లోపర్చుకొని నియోజకవర్గం ఎస్సీ ఎస్టీ బీసీలకు రావాల్సినటువంటి నిధుల విషయంలో జాప్యం చూపిస్తూ క్రిస్టియన్ మైనార్టీ కి రావాల్సిన నిధుల విషయంలో నిర్లక్ష్యం చేస్తూ క్రిస్టియన్స్ పట్ల నిర్లక్ష్యం చూపిస్తూ ఓట్లు వచ్చినప్పుడు కేవలం దళితులను వాడుకుంటూ పబ్బం గడుపుతున్నారని దళితుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నటువంటి తిరుమలాయ పాలెం మండలం, రూరల్ మండలంలో విస్తృత పర్యటన చేసి వారు తెలుసుకొని వారు కష్టాలు తెలుసుకొని వారి కండగా ఉంటానని మాట ఇవ్వటం జరిగినది ప్రభుత్వాలను ఓడించి యాపిల్ గుర్తు పైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు రూరల్ మండలం పాస్టర్స్ ఫెలోషిప్ దైవజనులందరూ పాల్గొని మీ గెలుపు మాదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో యాతాకుల కోటేశ్వరరావు, నందిపాటి అభిషేక్, రవి, కిరణ్, లేగల జీవరత్నం జోసెఫ్ నాయక్ వెగ్గళం ఇమ్మానుయేలు, కూరపాటి శామ్యూలు, రూబేను, నరేష్, మందా గోపాలరావు, పౌల్, చారీ పాల్గొన్నారు



# సింగరేణి(కారేపల్లి)లో సీసీఐ కేంద్రం ప్రారంభం..

## –సీసీఐలో పత్తి అమ్ముకొని మద్దతు ధర పొందాలి..సీసీఐ డీఎం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి నవంబర్ 18) మండల కేంద్రంలోని కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)కేంద్రాన్ని అధికారులు శనివారం ప్రారంభించారు.సింగరేణిలో లక్ష్మిప్రియకొటక్ జిన్నింగ్ మిల్ లో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాన్ని సీసీఐ డీఎం అబ్దుల్ అలీం,ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ కుమార్ లు ప్రారంభించారు.ఈసందర్బంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం జిల్లాలో 2 లక్షల ఎకరాల పత్తి సాగు జరిగిందని దానికి సంబంధించి1.20 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి అవుతందని అంచానా వేసినట్లు తెలిపారు.పత్తి కొనుగోలుకు సుజాతనగర్, అప్పాయిగుడెం(కారేపల్లి), నెల్లిపార బంజర,లక్ష్మిపురం గ్రామాల్లో సీసీఐ సెంటర్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.రైతుకు ఎకరాకు12 క్వింటాళ్ల కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు.మధ్య దళారిలతో రైతులకు గిట్టుబాటు ధర దక్కటం లేదని, ప్రభుత్వం పత్తిని సీసీఐ ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు సింగరేణి(కారేపల్లి)లోని సీసీఐ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులు పత్తిన సీసీఐ నిర్ధేశించిన 8శాతం తేమ మించకుండా కేంద్రానికి తీసుకవస్తే మద్దతు ధర క్వింటాకు రూ.7020 ల కల్పించటం జరుగుతుందన్నారు.తేమ శాతం పెరిగే కొద్ది ధర తగ్గుతుందన్నారు.పత్తిని బస్తాలలో కాకుండా లూజుగా తీసుకరావలన్నారు.రైతులు తప్పని సరిగా తమ ఆధార్కార్డుకు ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవాలని,బ్యాంకు ఖాతాకు ఆధార్కార్డు లింక్ చేయించుకోవటం ద్వారా రైతుల ఖాతాలో నేరుగా జాప్యం లేకుండా పైకం పడుతుందన్నారు.వేలిముద్ర లేదా ఐరిష్,వన్టైం ఫాస్వర్డ్ ప్రమాణికంగా పత్తి కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. ఆధార్కార్డుతో ఫోన్ అనుసంధానం కాని రైతుల పత్తి కొనుగోలు చేయటం జరగదన్నారు.ఈకార్యక్రమంలో బయ్యర్ కిరణ్,సూపర్వైజర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# టీమ్ ఇండియాకు.. రైజింగ్ కిడ్స్ విద్యార్థులు "ఆల్ ది బెస్ట్"



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

నేడు ఆస్ట్రేలియా తో జరగబోవు ఇంటర్నేషనల్ క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్లో టీమిండియా విజయం సాధించాలని, రైజింగ్ కిడ్స్( ప్రైమరీ) స్కూల్ విద్యార్థులు ర్యాలీని వరంగల్ క్రాస్ రోడ్డు లోని శ్రీరామ్ నగర్ లో శనివారం నిర్వహించారు. సుమారు 30 అడుగుల జాతీయ జెండాతో "ఆల్ ది బెస్ట్" టీమిండియా అంటూ నినాదాలు చేశారు. అదేవిధంగా థర్మకోల్ షీట్ తో తయారుచేసిన వరల్డ్ కప్పు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రదీప్ కుమార్, స్కూల్ స్టాప్ పాల్గొన్నారు.

# పోడు భూమి నిర్భంధాలు ఆగాలంటే సీపీఎం గెలవాలి..

## –ఎర్రబోడులో సీపీఎం ప్రచారం..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవం బర్ 18)పోడు భూమి రైతులకు అండగా ఉంది సీపీఎం అని, పోడు భూమి నిర్భాంధాలు ఆగాలంటే సీపీఎంను గెలిపించుకోవాలని కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.అవకాశం వచ్చిందని పేదల కోసం జైలు కెళ్ళిన,కేసులు సైతం నెరవక పని చేస్తున్న సీపీఎం అభ్యర్ధి భూక్యా వీరభద్రంను గెలిపించుకుందామని ప్రచారం చేశారు.ఈకార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు వజ్జా రామారావు, గ్రామ కార్యదర్శి కుర్సం శ్రీను, ఉపసర్పంచ్ వజా నరేష్, నాయకులు కుందనపల్లి పవన్కుమార్,పూనెం బాబు, పూనెం శివకృష్ణ, ఐనాల వెంకటేశ్వర్లు, బాడిశ రాఘవులు,కనికరపు వెంకన్న, బస్వా పుల్లారావు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్స్ , లెక్చరర్స్ ఆత్మీయ సమ్మేళనం

## –ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి పువ్వాడ




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఆధ్వర్యంలో యజమాన్యం వారి సహకారంతో ఖమ్మంలోని టి.ఎం.జి.ఓస్ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గోన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ సంయుక్త కమిటి గౌరవ అధ్యక్షులు పల్లా కిరణ్ కుమార్ కోఆర్డినేటర్స్, కోసూరు శ్రీనివాస్, కోగిరెక్క ఉమాశంకర్, ఎస్.కే. సిద్ధాసాహెబ్, నాగేందర్, కాంతారావు ఈ కార్యక్రమనికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఆర్ జే సి కృష్ణ గారు,యజమాన్యాలు పాల్గొన్నారు.ఈ సందర్భం గాపువ్వాడ మాట్లాడతూ, త్వరలో ఏర్పడబోయే బి.ఆర్.ఎస్ ప్రభుత్వ ంలో మీకు ఉన్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వాటిని తప్పకుండా పరిషరిస్తానని అన్నారు. ప్రధాన డిమాండ్లు ప్రభుత్వం తరపున హెల్త్ కార్డులు, గృహలక్ష్మి ఇండ్ల స్థలాల కల్పన, టీచర్స్ లెక్చరర్స్ తరపున ప్రత్యేక సంక్షేమనిధి,,ప్రభుత్వ గుర్తింపు కార్డులు, ఆరోగ్య భీమా వర్తింపు తదితర డిమాండ్ లను తప్పకుండా నేను పరిష్కరిస్తానని అన్నారు.ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ మంత్రి కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.ఆత్మీయ సమ్మేనానికి అధ్యాపకులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## చెన్నూరు దళిత వాడల్లో సండ్ర తనయులకు ఘన స్వాగతం పలికిన చెన్నూరు గ్రామ దళితులు



**కల్లూరు సూర్య న్యూస్ నవంబర్ (18) :**

మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు ఆధ్వర్యంలో గ్రామ దళితులు సత్తుపల్లి ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య, తనయులు భార్గవ్, తేజ లకు ఎన్నికల ఇంటింటా ప్రచారంలో భాగంగా గ్రామ దళితులు వారికి అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. దళితుల్లో వారి ఆనందాలకు అవధులు లేవు . తప్పకుండా కారు గుర్తుపై ఓటు వేసి ఈ గ్రామమే కాదు నియోజకవర్గం లో బారీ మెజార్టీతో సండ్ర ను గెలిపించుకుంటామని , వారి తనయులకు తెలిపారు. మహిళలు, పురుషులు భార్గవ్, తేజాలకు బ్రహ్మ రథం పడుతున్నారు. అందరి నోటా సండ్ర మాట. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు ,చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు, గ్రామ ఉప సర్పంచ్, చిరసాని రాధ ఎంపీటీసీ సభ్యులు జినుగు శ్రీనివాసరావు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు జాలా అప్పారావు , జాలా వెంకటకృష్ణ, మాదల వెంకటేశ్వరరావు ,మాదల రవి, పసుమర్తి వెంకటేశ్వరరావు, మూర్తాల పిచ్చిరెడ్డి , బోగినబోయిన కృష్ణయ్య, చెన్నూరు గ్రామ దళిత బిడ్డలు పాలెపు అనుచరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎన్నికల పరిశీలకులు...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 18)మండలంలో పోలింగ్ కేంద్రాలను వైరా,మధిర నియోజవర్గాల ఎన్నికల పరిశీలకులు కానా రామ్ శనివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో వసతులను ఆయన పరిశీలించారు.విద్యుత్ సౌకర్యం,త్రాగునీరు ఇతర వసతులపై ఆరాతీశారు.ఒకే అవరణంలో రెండు కన్న ఎక్కువ పోలింగ్ బూత్ ఉంటే ఓటర్లు ఇబ్బందులు పడకుండా పోలింగ్ బూత్ నెంబర్లు పెద్ద అక్షరాలతో ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ స్లిప్లు పంచేటప్పుడే ఓటర్లకు పోలింగ్ బూత్ నెంబర్లను చెప్పాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ శాతం పెంచటానికి,ఓటర్లను చైతన్యం చేయాలని అధికారులను ఆదేశించారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్లాగ్ మార్చ్, రూట్ మార్చ్,వాహన తనిఖీలు చేయటం,ఓటర్ల భద్రతా భావాన్ని కల్పించాలన్నారు.ఎన్నికల పరిశీలకుడి వెంట ఎంపీడీవో చంద్రశేఖర్,ఎస్సై పుష్పాల రామారావు,ఆర్ఐ నర్సింహారావు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో ఉమ్మడి ఖమ్మం జిల్లా కీలకమవ్వాలి భట్టి విక్రమార్క

## -భట్టిని గెలిపించాలని కోరిన ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షులు రుద్రరాజు

## -ఎన్నికల ప్రచారంలో మహిళలతో కలిసి కోలాటం స్టెప్పు వేసిన భట్టి విక్రమార్క

**మధిర /ముదిగొండ: ( సూర్య మేజర్ న్యూస్ )**

ఉమ్మడి జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో ఉమ్మడి ఖమ్మం జిల్లా కీలకమవ్వాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. శనివారం మండలంలోని న్యూ లక్ష్మీపురం, ఖానాపురం, కోదండరాంపురం, వనం వారి కృష్ణాపురం, అయ్యవారిపల్లి, అమ్మపేట గ్రామాల్లో భట్టి నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తన విజయాన్ని కాంక్షిస్తూ ఆంధ్ర ప్రదేశ్ నుంచి వచ్చిన పిసిసి అధ్యక్షులు రుద్రరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మశ్రీ తదితర కాంగ్రెస్ నేతలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నిధులను వరదలా వస్తాయని తెలిపారు. పండ్రేగి పల్లి మల్లారం మధ్యలో ఉన్న రోడ్డును పక్క రోడ్డుగా పూర్తి చేయిస్తానన్నారు. న్యూ లక్ష్మీపురంలో మహిళలకు డ్వాక్రా భవనం విద్యార్థులకు యువతకు గ్రంథాలయం నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. కోదండరాంపురంలో ఇల్లు లేని పేదలందరికీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇంటి స్థలాలు ఇండ్ల నిర్మాణానికి 5 లక్షలు ఇస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు డిక్లరేషన్లు కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరించి ఓట్లు వేయాలని అభ్యర్థించారు.

**భట్టి ఎన్నికల ప్రచారానికి జననిరాజనం**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ముదిగొండ మండలంలో చేపట్టిన ఎన్నికల ప్రచారానికి జననిరాజనం లభించింది. శనివారం మండలంలోని న్యూ లక్ష్మీపురం, ఖానాపురం, కోదండరాంపురం, వనం వారి కృష్ణాపురం, అయ్యవారిపల్లి, అమ్మపేట గ్రామాల్లో భట్టి విక్రమార్క నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి వీర తిలకం దిద్దారు. దారి పొడవున ప్రజలకు అభివాదం చేస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ అందరూ హస్తం గుర్తుపై ఓటు వేయాలని భట్టి విక్రమార్క అభ్యర్థిస్తూ ప్రచారాన్ని ముందుకు కొనసాగించారు. ఆయా గ్రామాల్లో దారి పొడవున జరిగిన ప్రచార కార్యక్రమంలో బంతిపూలను చల్లుతూ కార్యకర్తలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ర్యాలీ అగ్రభాగాన మహిళలు కోలాటం నృత్యాలు చేసి అలరించారు. కోలాటం మహిళలతో కలిసి భట్టి విక్రమార్క స్టెప్పు వేసి ప్రచార ర్యాలీని హుషారెత్తించారు. ఆయా గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున భట్టి విక్రమార్కకు సంఘీభావంగా ప్రచార ర్యాలీలో కదిలి వచ్చి ఓట్లు వేస్తామని ఆడపడుచులు హామీ ఇవ్వడం గమన్నార్హం.

**ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నేతల ప్రచారం**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఈ ఎన్నికల్లో గెలవడం తెలంగాణ రాష్ట్రానికి ఎంతో అవసరం ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తనతో చెప్పినందునే తమ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రచారం చేయడానికి మధిర నియోజకవర్గానికి వచ్చినట్లు ఆంధ్ర ప్రదేశ్ పిసిసి అధ్యక్షులు రుద్రరాజు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మశ్రీ విజయవాడ సిటీ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహ తదితర రాష్ట్ర నేతలు పెద్ద ఎత్తున ముదిగొండ మండలంలో ప్రచారం చేయడానికి వచ్చారు. భట్టి విక్రమార్క తో కలిసి ఓటర్లను హస్తం గుర్తుపై





ఓట్లు వేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గం లో భట్టి విక్రమార్కకు లభించిన అపూర్వ స్పందనను చూసి వారు ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెసులో చేరికలుబిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య, నాయకులు రాజయ్య కొత్తపల్లి రాణి బ్రహ్మం శ్రీను వల్లాల వెంకటేష్ తదితరుల ఆధ్వర్యంలో సుమారు వందమంది కార్యకర్తలు వారి వాటికి రాజీనామా చేసి కాంగ్రెస్లో చేరారు. అదే విధంగాన్యూ లక్ష్మీపురం గ్రామ టిడిపి అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ పూజల యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు మల్ల నరసింహరావు, సిరికొండ ఉపేందర్, భట్టు ఉపేందర్, గుండెల నరసింహారావు, ఎస్ కే సలీం తదితర బిఆర్ఎస్, తెలుగుదేశం పార్టీలకు చెందిన కార్యకర్తలు వారి పార్టీలకు రాజీనామా చేసి భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువాలు కప్పి భట్టి విక్రమార్క సాదరంగా ఆహ్వానించారు.

# రఘునాథపాలెం మండలం రాంక్యా తండాలో

## -ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తుమ్మల, పొంగులేటి



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

నవంబర్ 18 ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ రఘునాథపాలెం మండలంలోని రాంక్యా తండాలో ఎంపీపీ గౌరీ, తారాదేవి మరియు స్థానిక నాయకులు కలిసి ఏర్పాటుచేసిన ఎన్నికల ర్యాలీలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి మాజీ మంత్రివర్యులు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తుమ్మల మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన లోనే గిరిజనులు దళితుల జీవితాల్లో వెలుగులు సాటి మహిళల కష్టాలు తెలిసిన మహిళగా సోనియమ్మ ఆరు గ్యారంటీ పథకాల కు రూపకల్పన చేశారు మహాలక్ష్మి పథకంతో గిరిజన మహిళల కు స్వయం ప్రతిపత్తి కల్పించాలని సోనియాగాంధీ ఆకాంక్ష రైతులకు రైతు భరోసా యువత కు యువ వికాసం పథకాలు మీ కుటుంబాల్లో వెలుగులు సీతారామ ప్రాజెక్ట్ తో గోదావరి జలాలు బుగ్గవాగు చెక్ డ్యాం నింపి సాగు నీరు మీ పొలాల్లో పారిస్తా అరాచక అవినీతి పాలన చూసారు ఈ ఎన్నికల్లో మీ భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ నే గెలిపించాలని తుమ్మల పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ గారు మండల కాంగ్రెస్ టిడిపి,సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఒకే ఒక్క ఛాన్స్.. ఆఖరి చాన్స్..

## -నేను పక్కా లోకల్ - రాగమయి, -35 సంవత్సరాలుగా ప్రజాసేవలోని ఉన్న

## - గెలిచినా... ఓడినా...సత్తుపల్లి లోనే ఉంటా..

## - ఒక పేద మహిళలకు.. బడా బాబులకు జరుగుతున్న యుద్ధం

## - కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో మట్టా రాగమయి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**





ఒకే ఒక్క ఛాన్స్... ఆఖరి చాన్స్... మొట్టమొదటిసారిగా ఒక దళిత మహిళకు దక్కిన అవకాశం.. 60 సంవత్సరాలుగా మాకుటుంబం ప్రజలకు సేవ చేస్తుందని ఎమ్మెల్యేగా గెలిచి మరింత సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని సత్తుపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ మహిళ అభ్యర్థి మట్టా రాగమయి కోరారు. పెనుబల్లి మండలం కుప్పెన కుంట్ల గ్రామంలో సత్తుపల్లి నియోజకవర్గ కార్యకర్తలతో జరిగిన సమావేశానికి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగాహాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి అధికార పార్టీ ప్రత్యర్థి నాయకుని పై ఒక రేంజ్ లో విరుచుకుపడ్డారు. నేను మా కుటుంబం పక్కా లోకల్ అని కొందరు ఆంధ్రా నుంచి వచ్చానని అంటున్నారని మండిపడ్డారు. ప్రతి ఆడపడుచు కాలికి మెట్టెలతో మెట్టినింటిలో అడుగుపెట్టి మెట్టినింటి పేరుతోనే మట్టిలో కలిసే వరకు బతుకుతుందని అన్నారు. అలా 35 సంవత్సరాల క్రితం వచ్చిన నేను పక్కా లోకల్ అని నన్ను ఆంధ్ర నుండి వచ్చానని విమర్శించే వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. నేను గెలిచినా.. ఓడినా... సత్తుపల్లి లోనే ఉంటానని నేను ఆంధ్ర నుండి వచ్చాను అంటున్న వారు ఓడితే సత్తుపల్లిలోనే ఉంటారా.. అని ఆమె సవాల్ విసిరారు. ఎవరు



లోకల్ ఎవరు నాన్ లోకల్ ప్రజలకు తెలుసనని అన్నారు. గత 35 సంవత్సరాలుగా నేను సత్తుపల్లి లోనే ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నానని 60 సంవత్సరాలుగా మా కుటుంబం ప్రజాసేవలోనే ఉందని ఆమె అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి ప్రభుత్వపరంగా ప్రజలకు దగ్గరగా ఉండి సేవ చేసే అవకాశం వచ్చిందని అన్నారు. 30వ తారీకు జరిగే ఎన్నికల యుద్ధం ఒక పేద మహిళలకు బడా బాబులకు మధ్య జరిగే యుద్ధమని అన్నారు. బంగారు తెలంగాణ చేస్తామన్న పదేళ్ల ప్రభుత్వం సత్తుపల్లి కి ఏమి చేస్తారని ఆమె ప్రశ్నించారు. ఒక్కొక్కరిపై లక్ష రూపాయలు అప్పును మిగిల్చారని దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ లోన్లలు ఇస్తామని ఎన్నికల కోడ్ వచ్చిందని అందరినీ మోసం చేశారని ఎద్దేవా చేశారు. సింగరేణి నిధులు ఏమయ్యాయని ఆమె ప్రశ్నించారు. ప్రశ్నించిన వారిపైఅక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. ఎస్టి, ఎస్సి కేసులు ఎస్సీ ఎస్టీల మీదే పెడుతున్నారని ఎక్కడైనా ఉందా విడ్డూరం అని ప్రశ్నించారు. ప్రజల పాలన కావాలో దొరల పాలన కావాలో తేల్చుకోవలసిన సమయం ఆసన్నమైనదని మిత్రపక్షాలతో కలిసి సమిష్టిగా కృషిచేసి బిఆర్ఎస్ పాలనను అంతమొందించి మహిళనైన నన్ను హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి ప్రజలను వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్, మువ్వ విజయ్ బాబు, నున్నా రామకృష్ణ, వంకాయలపాటి వెంకటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, నారాయణ వరపు శ్రీనివాసరావు, ఇతర ముఖ్య నేతలు, తెలుగుదేశం, సిపిఐ, వైయస్సార్ టిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 22న ఖమ్మంలో జరిగే ఖమ్మం నియోజకవర్గం స్థాయి

# యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయండి

**-డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి మచ్చ శ్రీనివాసరావు**

**ఖమ్మం ,సూర్య (మేజర్ న్యూస్)**



యాదవ కురుమలను మాయ మాటలతో నమ్మకద్రోహంతో మోసం చేసిన కెసిఆర్ ను గద్యదించాలని సంకల్ప దీక్షతో ఈనెల 22న పొంగులేటి క్యాంప్ ఆఫీస్ పక్కన ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో ఖమ్మం నియోజకవర్గం యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో యాదవులు కురుమలు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ , రాష్ట్ర కార్యదర్శి మచ్చా శ్రీనివాసరావు యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, కార్పొరేటర్ పల్లెబోయిన భారతి చంద్రం పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ ఆఫీసులో ఈనెల 22న జరిగే యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం కరపత్రంను ఆవిష్కరించారు. తదనంతరం జరిగిన సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గొర్రెల సంఘాలు మరియు ఫెడరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, గొర్రెలకు ఇన్సూరెన్స్, ఎన్సీడీసీ, బ్రీడింగ్ ర్యామ్ ర్యామ్ లామ్స్ లాంటి స్కీములు ద్వారా గొర్రెల మంజూరు చేయడం జరిగిందని, నేడు గొర్రెలు ఇస్తానని డీడీలు కట్టించుకుని మోసం చేసిన కేసీఆర్, కార్పొరేషన్ పరిధిలో గొర్రెలకు బదులు పాడి గేదెలు ఇస్తానని వాగ్దానం చేసిన కేసీఆర్ నమ్మకద్రోహం చేశారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య ఇచ్చిన స్ఫూర్తితో మలిదశ తెలంగాణ పోరాటంలో అగ్ర భాగాన నిలిచిన యాదవ కురుమలను తెలంగాణ వచ్చాక నమ్మకద్రోహం చేసి, గొర్రెల పంపిణీ పథకం అడ్డుపెట్టుకొని వందల కోట్ల రూపాయలు దోచుకున్నాడని, ఇలాంటి నిరంకుశత్వ కెసిఆర్ ని ఓడించడమే లక్ష్యంగా యాదవ కురుమలంతా ఏకతాటిపైకి రావాలని వక్తలుపిలుపునిచ్చారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మలీదు జగన్, మలీదు వెంకటేశ్వర్లు,చేతుల నాగేశ్వరరావు పెద్ద పాపారావు,బమ్మిడి శ్రీనివాస్, మారుతి బీరేష్ చింతల ఉపేందర్, పల్లెబోయిన రవి దొంగల సీతారాములు అంగడాల నరసింహారావు, దాసరి శివ జోన బోయిన పాపయ్య దొంతబోయిన నరసింహారావు, పొదిలి ఆదినారాయణ గుంటి వెంకన్న, బొలిగొర్ల తిరుమలరావు, కాల్వ నరసింహారావు పొదిలి భూపతి పొదిలి ఉపేందర్, పల్లె బోయిన శ్రీనివాసరావు, బట్ట కోటయ్య, బాతుల సుధాకర్, ఏరే మల్లేశం, దొంతబోయిన ఉపేందర్, రఘురాం తదితరులు పాల్గొన్నారు

# వైరా రిజర్వాయర్‌కు సాగర జలాలు విడుదల

**-ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు**

**-ఫలించిన ఎంపీ నామ నాగేశ్వరావు, బిఆర్ఎస్ అభ్యర్థి మదన్ లాల్ కృషి**

**- రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్**

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సాగర్ లాల్ విడుదల పట్ల వైరా మండల బీఆర్ఎస్ నాయకులు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు వైరా రిజర్వాయర్ ఆయకట్టు కింద సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు తీసుకు వెళ్లడంతో స్పందించిన ముఖ్యమంత్రి కేసీఆర్ పాలేరు నుండి వన్ టిఎంసీ సాగర్ జలాలు వైరా రిజర్వాయర్ కు విడుదల చేయడం ,సాగర్ జలాలు వైరా రిజర్వాయర్ విడుదల చేయడం, వైరా రిజర్వాయర్ నుంచి కుడి ఎడమ కాలువలకు సాగు నీరు విడుదల చేయడం పట్ల రైతులు బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలవడంతో పాటు ఈ ప్రాంత వ్యవసాయ రంగ పరిస్థితిని ముఖ్యమంత్రి కేసీఆర్ కి వివరించి నీళ్లు విడుదలకు కృషిచేసిన ఎంపీ నామా నాగేశ్వరరావు వైరా నియోజకవర్గం అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతు బాంధవుడు కేసీఆర్ అనటానికి ఇదే నిదర్శనమని ,రైతుల కోసమే కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని రైతులు అభివృద్ధికి ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ఒక టీఎంసీ నీరు రిజర్వాయర్ కు రావడంతో పంటలు సాగుకు ఎలాంటి ఇబ్బంది ఉండదు అని రైతులు ధైర్యంగా ఉండవచ్చునా అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ యస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు,మద్దెల రవి,మున్సిపాలిటీ వైస్ చైర్మన్,ముళ్ళపాటి సీత రాములు,దిశ కమిటీ సభ్యులు కట్టా క్రీష్ణార్జునరావు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపు లేటి మోహన్ రావు,సమన్వయ కర్త బోయినపల్లి క్రిష్ణా మూర్తి,వర్తక సంఘాం అధ్యక్షుడు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు,జడ్పీ కో ఆప్షన్స్ సభ్యుడు లాల్ మహ్మద్,బీఆర్ యస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళి క్రిష్ణా,,కౌన్సిలర్ చాల్లగుండ నాగేశ్వరరావు,కౌన్సిలర్ పవిత్ర కుమారి, దోంతేబోయన వెంకటేశ్వర్లు,యంపిటిసి శీలం వెంకట్రామిరెడ్డి , మాజీ సొసైటీ అధ్యక్షుడు తాతా రంగారావు,తాటిపూడి సర్పంచ్ భట్టా భద్రయ్య,రామలయం చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు,మాదినేని ప్రసాద్, దేవ రాజు,కరిముల్ళ,సింగవరపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టా రాగమయి విజయం కాయం

**- కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సమావేశం**

**- హాజరైన తుమ్మల - పొంగులేటి**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

సంక్రాంతి రెండు నెలలు ముందే వచ్చిందా... అన్నట్టుగా ఉంది పెనుబల్లి కుప్పెన కుంట్లలో .... సంక్రాంతికి మామిడి తోటలో కనిపించే సందడిని గుర్తు చేసింది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం సమావేశం. శనివారం పెనుబల్లి మండలం కుప్పెన కుంట్ల గ్రామంలో శివారులోని మామిడి తోటలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేలానికి ఐదు మండలాల నుండి సుమారు 7 వేల మంది నాయకులు కార్యకర్తలు హాజరయ్యారని అంచనా.. ఈ సమావేశానికి రాజకీయ ఉద్దండుడు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసుల రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల, పొంగులేటి మాట్లాడుతూ...సత్తుపల్లి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ మట్ట రాగమయి గెలుపే లక్ష్యంగా నాయకులకు, కార్యకర్తలకు దిశా దశ నిర్దేశం చేశారు. కార్యకర్తలు సైనికులలా తెలుగుదేశం, సిపిఐ, వైఎస్ఆర్టిపి మిత్రపక్షలతో కలిసి కట్టుగా ఒకే తాటిపై నిలబడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మట్ట రాగమయి గెలిపించాలని పిలుపునిచ్చారు. రానున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. సత్తుపల్లిలో మట్ట రాగమయి విజయం తథ్యమని అన్నారు. మండల స్థాయిలో గ్రామస్థాయిలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి ఇటువంటి వర్గ విభేదాలు లేకుండా మొట్టమొదటి సత్తుపల్లి మహిళా అభ్యర్థిని మట్ట రాగమయిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంకాయలపాటి వెంకటేశ్వరరావు, మట్ట దయానంద్, నున్నా రామకృష్ణ, మువ్వా విజయ్ బాబు, సోమరాజు సీతారామారావు, రామిశెట్టి మనోహర్ నాయుడు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మేక తోట్టి కాంతయ్య, బుక్కా కృష్ణవేణి, నారాయణవరపు శ్రీనివాసరావు, కొత్తూరు ప్రభాకర్ రావు, సూర్యదేవర రవికుమార్, మోరంపూడి బాబురావు, ఎలమర్తి వెంకటేశ్వరరావు, పసుమర్తి విశ్వనాథ్, టిడిపి, సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్పు స్వచ్ఛంద సంస్థ రక్త దానం శిబిరం విజయవంతం

**-ప్రారంభించిన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు**

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

మార్పు స్వచ్ఛంద సంస్థ, వైరా ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం శనివారం స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పలు గ్రామాల నుంచి యువత స్వచ్ఛందంగా తరలి వచ్చి రక్త దానం చేశారు. మహిళలు కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం. ఒక మహిళలతో సహా మొత్తం 40 మంది రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మల్లెంపాటి వీరభద్రరావు మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని, ప్రజలు విరివిగా రక్త దానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని అన్నారు. సామాజిక బాధ్యతతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, కార్యదర్శి గుడిమెట్ల మోహనరావు, కంబంపాటి సత్యనారాయణ,



మాదినేని నాగరాణి, షేక్ ఆ్రషీఫ్, మల్లు మధులత, గుత్తికొండ వినోద్, కంచర్ల వీణాకుమారి, తాటిపల్లి సుదీర్, పులి నరేష్, శివకోటి విశ్వా, గరిడేపల్లి సాయి, ప్రశాంత్, రఘు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాడ అజయ్ గెలుపు కాంక్షిస్తూ.. వదిన జయశ్రీ ఇంటింటి ప్రచారం





ఖమ్మం (సూర్య బ్యూరో)

ఖమ్మం నగరం 9వ దివిజన్ రోటరీ నగర్ లో పువ్వాడ అజయ్ కుమార్ విజయంను కాంక్షిస్తూ అజయ్ కుమార్ వదిన పువ్వాడ జయశ్రీ , వారి కోడలు సాయి శిరిణి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఒకప్పుడు ఎలా ఉండేది ఖమ్మం.. నేడు ఎలా ఉంది ఖమ్మం ప్రజలు గమనించి అభివృద్దిని కొనసాగిస్తున్న అజయ్ గెలిపించాలని కోరారు.ఖమ్మంలో ప్రతి డివిజన్ లో ప్రజలకు కావాల్సిన అన్ని సదుపాయాలు అందించారని, కోట్ల రూపాయల నిధులు ఖమ్మంకు తీసుకొచ్చి నగర స్వరూపాన్ని మర్చేశారని మీ సహకారం తో మరింత అభివృద్ధి చేయాలంటే కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో నగర మహిళా అద్యక్షురాలు తన్నీరు శోభా రాణి, నాయకురాలు గుండపనేని జయ, బానోతు ప్రమీల, బండ్ల రుక్మిణీ, జయారెడ్డి, పొదిల నాగరాజు, బండ్ల నరసింహారావు, మందడపు కృష్ణారావు, గోగుల వీరయ్య, రమణ, లక్ష్మణ్, కృష్ణ, పరిటాల రవి, అమనబోయిన ఉదయ్, మాచర్ల పృధ్వి, విజయ్, విశాల్, మాధవ్, ఫహీమ్, నవీన్ తదితరులు ఉన్నారు.

## భట్టి విక్రమార్క గెలవడం ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమని రాహుల్ చెప్పారు

### -భట్టిని గెలిపించాలని కోరిన ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షులు రుద్రరాజు
### -భట్టి విక్రమార్కని గెలిపించాలని ముదిగొండలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నాయకుల ప్రచారం











ముదిగొండ -(సూర్య బ్యూరో)

ఈ ఎన్నికల్లో భట్టి విక్రమార్క మల్లు గెలవడం తెలంగాణకు ఎంతో అవసరమని రాహుల్ గాంధీ తనకు చెప్పారని, అందుకే ప్రచారానికి వచ్చానని ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు రుద్రరాజు తెలిపారు. శనివారం ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం, ఖానాపురం, పండ్రేగి పల్లి, కోదండరాంపురం, ముత్తారం, వనం వారి కృష్ణాపురం, కమలాపురం, అయ్యగారి పల్లి, అమ్మపేట, వల్లపురం గ్రామాల్లో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు రుద్రరాజు తో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మశ్రీ, విజయవాడ సిటీ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు తదితర ఏపీ కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఖానాపురంలో సంఘీభావం తెలిపారు.

అంతా భట్టి విక్రమార్కతో కలిసి ఏపీ కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఖానాపురంలో జరిగిన ప్రచార సభలో రుద్రరాజు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఖమ్మం ఉమ్మడి జిల్లా పినపాక రోడ్ షోకు వెళ్లడానికి విజయవాడ గన్నవరం ఎయిర్ పోర్ట్ లో దిగిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి స్వాగతం పలకడానికి వెళ్లగా పై విషయం తనకు చెప్పాడని వివరించారు. ప్రతిపక్ష నేతగా, ప్రజల గొంతుకగా భట్టి విక్రమార్క అసెంబ్లీలో కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజా సమస్యలపై గడగడలాడించారని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు చేసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ప్రజల గుండె చప్పుడు విని, వారి సామాజిక స్థితిగతులు తెలుసుకొని రాహుల్ గాంధీకి వివరించగా ప్రకటించినవే ఆరు గ్యారెంటీలు, కాంగ్రెస్ మేనిఫెస్టో అని వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కావాల్సిన అన్ని అంశాలను కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందు పరచడాని భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ప్రజల నుంచి వచ్చిన స్పందనే అన్నారు. ఛత్తీస్గఢ్ హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రకటించిన హామీలను అమలు చేయించిన ఘనత రాహుల్ గాంధీకీ దక్కిందన్నారు.

తెలంగాణలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్లు, మేనిఫెస్టో అంశాలు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీ అమలు చేయిస్తారని చెప్పారు. యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ, ప్రధాని మన్మోహన్ నేతృత్వంలో ఉమ్మడి రాష్ట్రంలో 72 వేల కోట్ల రైతు రుణాలు రద్దు చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్తు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని వత్తిడిలు చేసిన గత మూడు పర్యాయలుగా భట్టి విక్రమార్క వెంట ఉన్నందుకు మధిర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గాంధీ, నెహ్రూ కుటుంబానికి సన్నిహితులు, జాతీయస్థాయిలో పలుకుబడి కలిగిన విక్రమార్క రానున్న కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర కానున్నారని వెల్లడించారు.ఉన్నత చదువులు చదువుకొని ప్రజాసేవకే అంకితమై 2007 నుంచి ఇప్పటివరకు మధిరను అభివృద్ధి చేస్తున్న భట్టి విక్రమార్కను గెలిపించుకుంటే నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రాబోతుందని బిఆర్ఎస్ వేధింపులకు కాంగ్రెస్ కార్యకర్తలు భయపడవద్దని ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలు 20 రోజులు కష్టపడితే భట్టి విక్రమార్క మీ పెద్దకొడుకు లాగా ఐదు సంవత్సరాలు మీకోసం పనిచేస్తారని చెప్పారు.

## "రాం" దాసునిగా పనిచేస్తా సహకరించండి...

### -పోటెత్తిన ప్రచారం
### -కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం..రాందాస్





కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...

అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతున్నదని వైరా నియోజకవర్గ లో చేతి గుర్తుపై పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు "దాసు"నిగా పని చేస్తానని అభ్యర్థి రాం "దాస్"నాయక్ అన్నారు.శనివారం తన ప్రచారాన్ని మండల కేంద్రంలో ఉదయం ప్రారంభించారు.గ్రామానికి చేరుకున్న మాలోతు.రాందాస్ నాయక్ కి గ్రామానికిచెందిన పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు గణ స్వాగతం పలికారు.జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలతో ఒరెత్తించారు.డప్పు వాయిద్యాల మధ్య,కోలాటాల బృందాల నడుమ వాడ వాదన తిరుగుతూ చేతి గుర్తుపై ఓట్లు వేయాలని ప్రజల వద్దకు వెళ్లి అభ్యర్థ్నా మెనోపోస్టు లో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ ప్రచార%శీ% చేశారు.ర్యాలీని టిడిపి,సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొని జై జైలు పలికారు.మల్లుపల్లి,రామనరసయ్య నగర్,అన్నవరం,తుమ్మలపల్లి గరమలమీదగా కొనసాగుతూ పలు చోట్ల టిడిపి,సిపిఐ జిల్లా,మండల నాయకులతో పాటు"రా%శీ%"దాసు నాయక్ మాట్లాడుతూ... బి ఆర్ ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ,కేసీఆర్ చేసిన మోసాలను వివరిస్తూ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని తెలిపారు. కొనసాగుతూ ప్రచారంలో అడుగడుగునా రాందాస్ నాయక్ బ్రమ్మరథం పడుతున్నారు.బొడియాతండా లో ముగించుకొని,తనికేళ్ల గ్రామానికి చేరిన రామ"దాస్ "కు పుల్ల వర్షం కురిపించి జై కాంగ్రెస్, జై జై రామదాసు అంటూ కేరింతలతో చేరుకున్న కార్యకర్తలు,మహిళలు ఘనస్వాగతం పలికారు. వీరథిలకం దిద్ది విధేయుడుగా ఉండాలని అశ్విర్వదించారు.గంటలో ముగించాల్సి ప్రచారం అడుగడుగున అడ్డగిస్తూ జై కాంగ్రెస్ చేతిగుర్తుపై ఓట్లు వేసి గెలిపిస్తామని అభిమానం చాటారు.ఈ సందర్భంగా వివిధ పార్టీల నుండి చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి అవహాని%శీ%చారు. గంటలో ముగించాల్సి ప్రచారం 3 గంటలు సాగింది.అనంతరం రాజ్యాతండా,అమ్మపాలెం గ్రామానికి చేరుకున్న మాలోతు రామ"దాసు"నాయక్ అయ్యప్ప స్వాములు,కార్యకర్తలు,మహిళలు పెద్ద ఎత్తున తనికెళ్ల క్రాసింగ్ వద్దకు చేరుకొన్నారు.తమ అభిమాన నాయకుడి రాకకోసం గంటల తరబడి వేసి చూస్తూ బాణాచాచులు పేలుస్తూ సంబురాలు చేశారు.వందలబైక్ లతో ర్యాలీ చేస్తూ ప్రచారం కొనసాగించారు.సాయంత్రం ఐదు గంటలకు చిన్నగోపతి,అనంతరం,పెద్దగోపతి,బొట్లకున్నా,పెద్దమునగాల,రెడ్డిగూడెం, కొండవనమాల వరకు పూర్తి కావాల్సిన ప్రచారం అభిమానుల మధ్య అడుగడుగున ఆలస్యం కావడంతో రూట్ మ్యాప్ సమయం గంటల కొద్దీ ఆలస్యం అవుతుంది.అమ్మపాలెం లో సాయంత్రం నాలుగు గంటల ముప్పై ని,,కు ముగించి చిన్నగోపతి చేరాల్సిన ప్రచార రథం రాత్రి తొమ్మిది ఐన గ్రామనికి రాకపోవటం తో ఎదురుగా వెళ్లి మా గ్రామానికి తోరగా రావాలంటూ వారిలో ఉన్న అభిమానాన్ని వెళ్లబుచ్చారు.ఈ సందర్భంగా రాందాస్ పలు చోట్ల మాట్లాడుతూ...పది సమత్సరాలుగా పరిపాలించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు చేసి%శీ%ది ఏమిలేదని గత ఎన్నికల్లో తాను ఈ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి పూర్తి కాలేదని,మూడెకరాల భూమి,డబుల్ బెడ్ రూమ్స్,రైతులకు ఒకే సారి లక్ష ఋణమాపి,నిరుద్యోగ భృతి,గొర్రె కాపార్లను ఆర్థికంగా ఉండాలని వారి కంట్రిబ్యూషన్ తో గొర్రెలను యూనిట్లను లబ్ధిదారులకు అంధిస్తానన్న కేసీఆర్ రెండోవిడత గొర్రెలను ఎందుకు ఇవ్వలేదో ఋణమాపి ఎందుకు చేయలేదో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను నిలదీయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిపోస్ట్ ని చూసి తను ఆలోచించడాని ప్రభుత్వంలో ఉన్నప్పుడు గ్యాస్ ను రూ400 ధరకు ఎందుకు ఎవ్వలేదో కెసిఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వ మోసాలను ప్రజలు గమనిస్తున్నారని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ పెట్టిన ఆరు గ్యారంటీల పథకాలు అన్ని వర్గాలు ప్రజలకు మేలుజరుగుతుందని కాంగ్రెస్ పార్టీ వైపు రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారని గెలుపు ఎవ్వరు ఆపలేరని జోస్యం చెప్పారు.ఆయన వెంట బొర్రా.రాజశేఖర్ ,సూరంపల్లి.రామారావు,ఎర్రబాబు,గోసు.మధు,వడ్డే. నారాయణ,తాత. సుధాకర్,కోసురి.శ్రీను,పరికపల్లి. శ్రీను,వేములకొండ. రమేష్ ,తమ్మిశెట్టి. వెంకటేశ్వర్లు,కమాటల.రేణుక,జనార్ధన్,బాణోత్.అనూష,గాలిబ్ పాష, మస్తాన్, మూడ్.సిద్దు, పోట్లపాలి.( శీను,జిల్లా.వ ౦హేష్,కాటయ్య,ఎ ✓లుగ్రామాల నాయకులు పాల్గొన్నారు.